RNI No. APTEL/2012/53127

TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

The Voice of Telangana

Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,

సంపుటి: 16 | సంచిక: 30 | ఎడిటర్ : జేరిపోతుల సంపత్, కరీంనగర్ | మంగళవారం 5-5-2026 | పేజీలు: 8 | వెల: రూ. 2.00

తెలంగాణ వాణి
TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
The Voice of Telangana

విలేకరులు కావలెను

తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

9182328292

# బెంగాల్‌లో కూలిన మమతా కోట

## - తమిళనాడులో విజయ్ ప్రభంజనం - కేరళలో కాంగ్రెస్ గెలుపు

## - అస్సాం, పుదుచ్చేరిలో బీజేపీ జైత్రయాత్ర

హైదరాబాద్ ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు భారత రాజకీయాల్లో కొత్త మార్పులు తెస్తున్నాయి. పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిల్లో బీజేపీ తన జైత్రయాత్రను కొనసాగించగా, కేరళలో దశాబ్ద కాలం తర్వాత కాంగ్రెస్ మళ్ళీ పీఠాన్ని దక్కించుకుంది. అయితే, అందరినీ విస్మయానికి గురిచేస్తూ తమిళనాడులో నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభంజనం సృష్టించి, రాష్ట్రాన్ని హంగ్ దిశగా నడిపించింది.



### బెంగాల్‌లో కాషాయ రేఖ - అస్సాంలో హిమంత హ్యాట్రిక్

పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ 15 ఏళ్ల పాలనకు బీజేపీ చరమగీతం పాడింది. సువేందు అధికారి నాయకత్వంలో 200 కంటే ఎక్కువ స్థానాల్లో విజయకేతనం ఎగురవేసి, బీజేపీ అక్కడ మొదటిసారి అధికార పీఠాన్ని కైవసం చేసుకుంది. అటు అస్సాంలో ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తన అభివృద్ధి మంత్రంతో వరుసగా మూడోసారి బీజేపీని విజయతీరాలకు చేర్చి హ్యాట్రిక్ నమోదు చేశారు. పుదుచ్చేరిలో కూడా ఎన్. రంగస్వామి నేతృత్వంలోని ఎన్ఆర్ కాంగ్రెస్-బీజేపీ కూటమి మళ్ళీ అధికారాన్ని నిలబెట్టుకుంది.

### కేరళలో మళ్ళీ చేయి - ఎల్డీఎఫ్ పతనం

కేరళలో పినరయి విజయన్ వరుసగా మూడోసారి గెలిచి రికార్డు సృష్టిస్తారన్న అంచనాలను ఓటర్లు తలకిందులు చేశారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ 100 కంటే ఎక్కువ స్థానాల్లో ఆధిక్యం సాధించి తిరుగులేని విజయాన్ని అందుకుంది. పదేళ్ల కమ్యూనిస్టు పాలనపై ఉన్న అసంతృప్తి, ముఖ్యంగా ఆర్థిక సంక్షోభం, అవినీతి ఆరోపణలు కాంగ్రెస్‌కు పట్టం కట్టేలా చేశాయి. సతీశన్, చెన్నితల నాయకత్వంలో యూడీఎఫ్ మళ్ళీ కేరళ కోటను హస్తగతం చేసుకుంది.

**ASSAM** — Assembly Constituencies 123* /126

| Parties | Leading | Won |
|---|---|---|
| BJP | 0 | 82 |
| INC | 0 | 19 |
| BOPF | 0 | 10 |
| AGP | 0 | 10 |
| AIUDF | 0 | 2 |

**KERALA** — Assembly Constituencies 126* /140

| Parties | Leading | Won |
|---|---|---|
| INC | 0 | 63 |
| CPI(M) | 0 | 26 |
| IUML | 0 | 22 |
| CPI | 0 | 8 |
| KEC | 0 | 7 |

**PUDUCHERRY** — Assembly Constituencies 26* /30

| Parties | Leading | Won |
|---|---|---|
| AINRC | 0 | 12 |
| DMK | 0 | 5 |
| BJP | 0 | 4 |
| IND | 0 | 3 |
| TVK | 0 | 2 |

**TAMIL NADU** — Assembly Constituencies 223* /234

| Parties | Leading | Won |
|---|---|---|
| TVK | 1 | 106 |
| DMK | 1 | 59 |
| ADMK | 1 | 46 |
| INC | 0 | 5 |
| PMK | 0 | 4 |

**WEST BENGAL** — Assembly Constituencies 292* /294

| Parties | Leading | Won |
|---|---|---|
| BJP | 2 | 204 |
| AITC | 5 | 76 |
| INC | 0 | 2 |
| AJUP | 0 | 2 |
| CPI(M) | 0 | 1 |

### తమిళనాడులో విజయ్ విప్లవం
### - హంగ్ ముంగిట రాష్ట్రం

తమిళనాడు ఫలితాలు ఈ ఎన్నికల్లోనే అత్యంత సంచలనంగా మారాయి. ఎవరూ ఊహించని విధంగా నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం 109 స్థానాల్లో ముందంజలో ఉండి, అతిపెద్ద పార్టీగా అవతరించింది. ముఖ్యమంత్రి స్టాలిన్ తన కంచుకోట కొలత్తూరులో ఓడిపోవడం డీఎంకే పతనానికి నిదర్శనంగా నిలిచింది. అన్నాడీఎంకే 55 స్థానాలతో, డీఎంకే 52 స్థానాలతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఏ పార్టీకీ 118 మార్కు అందకపోవడంతో, విజయ్ ఇప్పుడు ఇతర పార్టీల మద్దతుపై ఆధారపడాల్సిన పరిస్థితి కనిపిస్తోంది.

### ముగిసిన ద్రవిడ యుగం - కొత్త శకానికి నాంది

ఈ ఐదు రాష్ట్రాల తీర్పు భారత రాజకీయాల్లో స్పష్టమైన మార్పును సూచిస్తోంది. వారసత్వ రాజకీయాలను, సుదీర్ఘ కాలం అధికారంలో ఉన్న వారిని ప్రజలు నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. బెంగాల్‌లో మమత, కేరళలో విజయన్, తమిళనాడులో స్టాలిన్ వంటి దిగ్గజాలకు ఓటర్లు షాక్ ఇచ్చారు. అభివృద్ధిని, కొత్త ముఖాలను ఆదరిస్తూనే జాతీయ స్థాయిలో బీజేపీ పట్టును, ప్రాంతీయ స్థాయిలో విజయ్ వంటి కొత్త శక్తుల ఎదుగుదలను ఈ ఎన్నికలు ధృవీకరించాయి. రాబోయే కొద్ది రోజుల్లో తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుపై జరిగే రాజకీయ పరిణామాలు దేశవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తించనున్నాయి.

## కేరళలో కాంగ్రెస్ చారిత్రాత్మక విజయం

### - ఎప్పటికీ మరవలేనంటూ సీఎం రేవంత్ ట్వీట్



**హైదరాబాద్** కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి అఖండ విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ కూటమి అభ్యర్థులు 104 స్థానాల్లో ముందంజలో ఉన్నారు. అధికార ఎల్డీఎఫ్ 35 స్థానాల్లో మాత్రమే లీడ్‌లో ఉంది. కేరళలో కాంగ్రెస్ కూటమి సాధించిన చారిత్రాత్మక విజయంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ అఖండ విజయం పట్ల కూటమి నాయకులకు, కార్యకర్తలకు, కాంగ్రెస్ శ్రేణులకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా అభినందనలు తెలిపారు.కేరళలో ఈ అద్భుత విజయం సాధించడానికి మార్గనిర్దేశం చేసిన కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, దీపా దాస్ మున్షీలకు రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. వారి సమర్థవంతమైన నాయకత్వం వల్లే ఈ చారిత్రాత్మక గెలుపు సాధ్యమైందని ఆయన కొనియాడారు. కేరళలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ద్వారా దేశవ్యాప్తంగా పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొందని పేర్కొన్నారు.కేరళలో సీఎం రేవంత్ రెడ్డి స్టార్ క్యాంపెయినర్‌గా పలు నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొనగా తన ప్రచార పర్యటనను గుర్తు చేసుకుంటూ రేవంత్ రెడ్డి కేరళ ప్రజలపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. 'నేను కేరళలో ప్రచారం చేస్తున్న సమయంలో అక్కడి ప్రజలు నాపై చూపిన ప్రేమ, ఆప్యాయతలను ఎప్పటికీ మరువలేను.

2లో..

## "అమ్మ" ఫుల్ హ్యాపీ

### - కవితలో ఉత్సాహం నింపిన తమిళనాడు ఎన్నికల ఫలితాలు
### - విజయ్ పార్టీపై ఆసక్తికర కామెంట్స్!



**హైదరాబాద్** భారత్ రాజకీయాల్లో తమిళనాడు ఎప్పుడూ కొత్త ట్రెండ్ సృష్టిస్తూ వస్తోంది. తాజా ఫలితాల్లో ఇది మరోసారి రుజువు చేసింది. ఇప్పుడు ఈ మార్పు దేశ రాజకీయాలను మార్చబోతోందనే చర్చ మొదలైంది. ఇప్పుడు ఇక్కడ ప్రజలు ఇచ్చిన తీర్పు ఒక రాష్ట్రానికే పరిమితం కాదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కవిత చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో పెను సంచలనం సృష్టిస్తున్నాయి. తమిళ ప్రజలు పంపిన ఈ సంకేతం దేశమంతటా ప్రతిధ్వనిస్తుందని అభిప్రాయపడ్డారు. తమిళనాడులో కొత్త రాజకీయ శక్తులు, ముఖ్యంగా నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే సాధిస్తున్న విజయాన్ని పరోక్షంగా కవిత ప్రస్తావించారు. దీనిపై సోషల్ మీడియాలో తన అభిప్రాయాన్ని పోస్టు చేశారు. ఆమె మాటల్లో చెప్పాలంటే ఇది కేవలం ఒక ఎన్నికల ఫలితం కాదు, పాత రాజకీయ చరిత్రను తిరగరాయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. భ్రష్టు పట్టిపోయిన ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో మార్పు రావాలని, కొత్త తరం నాయకత్వం, విభిన్నమైన రాజకీయ ఆలోచనలు ప్రజల ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు.ప్రజలు పాత పద్ధతులతో ఎందుకు విసిగిపోయారని కవిత అన్నారు. కేవలం అధికారమే పరమావధిగా పని చేసే నాయకుల పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని అన్నారు. వారిపై ఉన్న అసహనం కారణంగానే ప్రజలు ప్రత్యామ్నాయ శక్తులవైపు మొగ్గ చూపుతున్నారని పేర్కొన్నారు. వ్యవస్థలో పేరుకుపోయిన లోపాలను సరిదిద్దాలంటే కొత్త రాజకీయ శక్తులు రావాడం అనివార్యమని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో తనదైన ముద్ర రాజకీయ ముద్ర వేయాలని చూస్తున్న కవితకు తమిళనాడు ఎన్నికల ఫలితం ఒక ఆశాకిరణంగా కనిపిస్తున్నాయి. అందుకే రాజకీయ చరిత్రను తిరగరాయాల్సిన

2లో..

## కేసీఆర్‌పై రాజకీయంగానే

# కవిత విమర్శలు

### - కల్వకుంట్ల ఫ్యామిలీ చీలిపోయినట్లేనా.?




**హైదరాబాద్** రాజకీయాలకు, కుటుంబ బంధాలకు మధ్య కల్వకుంట్ల కవిత స్పష్టమైన గీత గీశారు. తన తండ్రి లేకపోతే తాను లేనని తాను వ్యక్తిగతంగా తాను ఎప్పుడూ విమర్శించబోనని స్పష్టం చేశారు. కేవలం రాజకీయంగా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ను మాత్రమే విమర్శిస్తున్నానని అంటున్నారు. కవిత లెక్క ప్రకారం రాజకీయం వేరు కుటుంబం వేరు. కుటుంబాన్ని రాజకీయంతో ఆమె మిక్స్ చేయలేదు. చేయాలనుకోవడం లేదు.(కల్వకుంట్ల కవిత తన రాజకీయ ప్రస్థానంలో కుటుంబ బంధాలకు, సిద్ధాంతాలకు మధ్య ఒక స్పష్టమైన సరిహద్దును గీశారు. నా తండ్రి లేకపోతే నేను లేను వ్యక్తిగతంగా ఆయనపై నాకు అపారమైన గౌరవం ఉంది. కానీ రాజకీయంగా బీఆర్ఎస్ అధ్యక్షుడి నిర్ణయాలను విమర్శించకుండా ఉండలేను అని ఆమె చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి. కుటుంబాన్ని రాజకీయాల్లోకి లాగకూడదన్నది ఆమె ప్రధాన ఉద్దేశం. అయితే, ప్రస్తుత రాజకీయాల్లో వ్యక్తిగతం, రాజకీయం వేరువేరుగా చూడటం అసాధ్యమన్న వాస్తవం ఆమె ఇంటి నుంచే మొదలైనట్లు

2లో..

### విజయ్‌కి ఫోన్ చేసి అభినందనలు తెలియజేశా

### - రాహుల్ గాంధీ ట్వీట్



**న్యూఢిల్లీ** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అద్భుత విజయం సాధించిన టీవీకే పార్టీ అధినేత విజయ్‌కు లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ శు భాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. టీవీకే పార్టీ అధినేత విజయ్‌తో మాట్లాడానని, పార్టీ సాధించిన అద్భుతమైన ఫలితానికి ఆయనను అభినందించానని పేర్కొన్నారు. ప్రస్తుతం యువగళం పెరుగుతోందనడానికి ఈ ఎన్నికల ఫలితాలు నిదర్శనమని అన్నారు. తమిళనాడు, పుదుచ్చేరిలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేసిన కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పోరాటం కొనసాగిస్తుందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. తమిళనాడు, పుదుచ్చేరి ప్రజల కోసం

2లో..

## భయం నీడ నుంచి

# బెంగాల్‌కు విముక్తి

### - ఎన్నికల ఫలితాల్లో బీజేపీ హవాపై కీలక ప్రసంగం



**న్యూఢిల్లీ** పశ్చిమ బెంగాల్ సహా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రదర్శించిన అద్భుతమైన పనితీరుపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. బెంగాల్‌లో పార్టీకి లభించిన అపూర్వ విజయం వల్ల, ఆ రాష్ట్రాన్ని భారత్‌లో అంతర్భాగంగా ఉంచేందుకు పోరాడిన డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆత్మకు ఎంతో శాంతి చేకూరి ఉంటుందని ఆయన భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. సోమవారం ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన విజయోత్సవ సభలో ఆయన పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి సుదీర్ఘంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఆయన పంచెకట్టులో రావడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ప్రధాని మోదీ తన ప్రసంగంలో జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ సేవలను గుర్తు చేసుకున్నారు. "దేశాన్ని ఐక్యంగా ఉంచేందుకు ముఖర్జీ ఒక గొప్ప యుద్ధమే చేశారు. ఈ రోజు బెంగాల్ ఫలితాలతో ఆయన ఆత్మ ఎంతో శాంతించి ఉంటుంది. 1951లో భారతీయ జనసంఘ్ (బీజేపీకి పూర్వ రూపం) స్థాపించి, దేశం కోసం జీవించాలి, దేశం కోసం మరణించాలి అనే సందేశాన్ని ప్రతి కార్యకర్తకు ఇచ్చారు. దేశమే ప్రథమం అనే మంత్రాన్ని అనుసరించేవారు ప్రాణత్యాగానికి కూడా వెనుకాడరని తన జీవితం ద్వారా నిరూపించారు" అని మోదీ కొనియాడారు. బెంగాల్ ప్రజలు దశాబ్దాల భయం నీడ నుంచి విముక్తి పొందేందుకు బీజేపీకి అవకాశమిచ్చారని, వారికి సుపరిపాలన అందిస్తామని హామీ ఇచ్చారు. బెంగాల్ రాజకీయ సంస్కృతిలో మార్పు రావాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ అన్నారు. "గతంలో బెంగాల్ ఎన్నికలంటే హింస, భయానక వాతావరణం, అమాయకుల

2లో..

# సంచలనం సృష్టించిన "తెలంగాణ వాణి పత్రిక" కథనాలు

- అక్రమార్కులకు హెడ్మాస్టర్ అభయ హస్తం ?
- సమాచార హక్కు చట్టానికి తూట్లు పొడుస్తున్న వైనం
- తప్పుడు బర్త్ సర్టిఫికెట్ పదోన్నతి పొందిన అధికారికి హెచ్ ఎం సంపూర్ణ మద్దతా?
- విజిలెన్స్ అధికారులు తక్షణమే స్పందించి దర్యాప్తు చేపట్టాలని వైఎఫ్ డిఆర్ డిమాండ్


తెలంగాణ వాణి

## కేటీపీఎస్ లో జీఓ 555
## యదేచ్ఛగా ఉల్లంఘన!?

- ఫైర్ ఆఫీసర్గా ప్రమోషన్? ఎలా ఇస్తారు!
- వై. శ్రీనివాసులపై వెల్లువెత్తుతున్న ఆరోపణలు
- అర్హతలు పక్కనబెట్టి పదవి ఇచ్చారన్న విమర్శలు!

కొత్తగూడెం (తెలంగాణ వాణి): కేటీపీఎస్ ఐదు, ఆరు యూనిట్లలో ప్రస్తుతం ఫైర్ ఆఫీసర్గా పనిచేస్తున్న వై. శ్రీనివాసులపై కొత్త ఆరోపణలు వెలుగులోకి వస్తున్నాయి!. ఫైర్ స్టేషన్ ఆఫీసర్ పోస్టుకు సంబంధించి జీఓ నెం. 555/2008లో పేర్కొన్న అర్హతలు, శిక్షణ, భౌతిక ప్రమాణాలు.. అన్ని నిబంధనలు పక్కనబెట్టి ఆయనకు ప్రమోషన్ ఇచ్చారన్న విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి.
**ట్రైనింగ్ లేకుండానే టెక్నికల్ పోస్టు?:** జీఓ ప్రకారం అభ్యర్థి డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ట్రైనింగ్ స్కూల్ ద్వారా 7 నెలల శిక్షణను తప్పనిసరిగా పూర్తి చేయాల్సి ఉందని తెలుస్తోంది. అయితే వై. శ్రీనివాసులు ఈ శిక్షణను పూర్తి చేయలేదని ఆరోపణలు ఉన్నాయి. టెక్నికల్ పరిజ్ఞానం అవసరమైన కీలక పోస్టుకు శిక్షణ లేకుండా నియామకం జరగడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అంబేద్కర్ యూనివర్సిటీ పేరుతో డిగ్రీ సర్టిఫికేట్ను అనైతిక మార్గాల్లో పొందినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో అధికారుల కళ్లుగప్పి అక్రమంగా సర్టిఫికేట్ సంపాదించారని విమర్శలు వినిపిస్తున్నాయి.
**ఎత్తు ప్రమాణం కూడా ఉల్లంఘించారా?:** జీఓ 555 ప్రకారం ఫైర్ ఆఫీసర్కు కనీస ఎత్తు 167.6 సెంటీమీటర్లు ఉండాలని నిబంధనలు స్పష్టంగా చెప్తున్నాయి. అయితే ఈ ప్రమాణానికి విరుద్ధంగా తక్కువ ఎత్తు ఉన్న వ్యక్తిని ఎలా ఎంపిక చేసారన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది.
**డబ్బులు చేతులు మారాయన్న అనుమానాలు?:** ఈ ప్రమోషన్ ప్రక్రియలో భారీగా డబ్బులు చేతులు మారినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. విజిలెన్స్ విభాగానికి చెందిన ఒక రిటైర్డ్ ఉన్నతాధికారి సహకారంతో ఈ వ్యవహారం జరిగినట్టు ఉద్యోగులు వ్యాఖ్యానిస్తున్నారు.
**లీడింగ్ ఫైర్మెన్ల ఆవేదన:** జీఓ 555లో డిగ్రీ అర్హతను తప్పనిసరి చేయడం అన్యాయమని లీడింగ్ ఫైర్మెన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2003 నుంచి మ్యాన్ మజ్దూర్గా పనిచేస్తున్న తమకు ఈ నిబంధన ముందే తెలిసి ఉంటే ఫైర్ సర్వీసులో చేరేవాళ్లం కాదని చెబుతున్నారు. తమతో పనిచేసిన పలువురు గ్రేడ్-1 ఫోర్మెన్లుగా ఎదిగినా తామైతే వెనుకబడిపోయామని వ్యాఖ్యానిస్తున్నారు.
**"వన్ ఇన్ వన్" నిబంధన కూడా ఉల్లంఘన?:** ఫైర్ ఆఫీసర్ ప్రమోషన్లలో పాటించాల్సిన "వన్ ఇన్ టు వన్" నిబంధనను కూడా పక్కనబెట్టారని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. దీనివల్ల ఎంపిక ప్రక్రియపై మరింత అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.
**పునరావృత ఫిర్యాదులు, పనిష్మెంట్ బదిలీలు:** వై. శ్రీనివాసులు పనిచేసిన ప్రతి చోటా తోటి ఉద్యోగుల నుంచి ఫిర్యాదులు రావడం, అనంతరం పనిష్మెంట్ బదిలీలు జరగడం గమనార్హమని సిబ్బంది చెబుతున్నారు. విచిత్రం ఏమిటంటే 2020 ఆగస్ట్ 20 న శ్రీశైలం జల విద్యుత్ కేంద్రంలో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో 9 మంది చనిపోయారు. అప్పుడు ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులున్నారు.
**చర్యలు తీసుకోండి : పి. బేబీ**
హైదరాబాద్కు చెందిన "యూత్ ఫోరం ఫర్ డెమొక్రటిక్ రైట్స్" అధ్యక్షురాలు పి . బేబీ మాట్లాడుతు డ్రైవర్ ఆపరేటర్లు, లీడింగ్ ఫైర్మెన్లు కలిసి తమకు జరిగిన అన్యాయంపై డాక్యుమెంటరీ ఆధారాలతో తమ సంస్థను ఆశ్రయించినట్లు తెలిపారు. తక్షణ చర్యలకు డిమాండ్ వై. శ్రీనివాసుల ప్రమోషన్ను వెంటనే రద్దు చేయాలని, డిగ్రీ సర్టిఫికేట్పై ఎంక్వైరీ కమిటీ ఏర్పాటు చేయాలని, ఉద్యోగులను వేధిస్తున్న ఆరోపణలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.
**తెలంగాణ వాణి యాజమాన్యానికి అభినందనలు:** వై. శ్రీనివాసుల వ్యవహారంపై త్వరలో విద్యుత్ సంస్థల చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, అలాగే విజిలెన్స్ అధికారులను కలిసి వినతి పత్రం సమర్పించనున్నట్లు తెలిపిన ఉద్యోగులు గతంలో ప్రచురితమైన తెలంగాణ వాణి కథనాల వల్ల తమకు న్యాయం జరుగుతుందనే నమ్మకం పెరిగిందని, ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా నిజాలను వెలుగులోకి తీసుకువస్తున్నందుకు యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు.

epaper.telanganavanidaily.com
21 Mar 2026 - Page 8


తెలంగాణ వాణి

## కేటీపీఎస్లో ఫైర్ ఆఫీసర్పై వెల్లువెత్తుతున్న ఆరోపణలు

పుట్టిన తేదీ మార్పు, నకిలీ సర్టిఫికెట్లేనా!?
సీనియారిటీని పక్కనబెట్టి ప్రమోషన్ఎలా!?
ఉద్యోగులపై వేధింపుల ఆరోపణలు ?

కొత్తగూడెం (తెలంగాణ వాణి)
కేటీపీఎస్ 5 , 6 యూనిట్లలో ప్రస్తుతం పనిచేస్తున్న ఫైర్ ఆఫీసర్ వై. శ్రీనివాస్పై పలు ఆరోపణలు వెల్లు వెతుతున్నాయి. పుట్టిన తేదీ మార్పు నుంచి నకిలీ సర్టిఫికెట్లు, సీనియారిటీని పక్కనబెట్టి ప్రమోషన్ పొందడం వరకు అనేక అంశాలపై ఉద్యోగులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అదే క్రమంలో కార్యాలయంలో ఇతర ఉద్యోగులతో ఆయన ప్రవర్తన కూడా తీవ్ర విమర్శలకు గురవుతున్నట్టు సమాచారం. 2003 సంవత్సరంలో విద్యుత్ శాఖ అధికారులు ఫైర్ సర్వీసుల్లో ఆసక్తి, అర్హత గల ఉద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని ఒక జీఓ విడుదల చేయగా ఆ సమయంలో శ్రీనివాసులు సహ కొంతమంది డ్రైవర్, ఆపరేటర్లుగా నమోదు చేసుకున్నారని తెలుస్తోంది. ఇక్కడి వరకు బాగానే ఉన్నప్పటికీ గతంలో క్యాజువల్ లేబర్గా పనిచేసేటప్పుడు నమోదు చేసిన రికార్డుల ప్రకారం శ్రీనివాసుల పుట్టిన తేదీ 06-09-1967 గా ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం .దోమలపెంట ప్రాంతంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన సమయంలో కూడా ఎస్ఎస్సీ రికార్డుల ప్రకారం ఆయన పుట్టిన తేదీ 06-09-1967గానే నమోదై ఉందని తోటి ఉద్యోగస్తులు చెబుతున్నారు. అయితే డ్రైవర్ఆపరేటర్ పోస్టులకు అవసరమైన వయసు పరిమితిని దృష్టిలో పెట్టుకొని అచ్చంపేట మండలంలోని బలమూర్ గ్రామంలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో ఎస్ఎస్సీ పరీక్షను ప్రైవేట్ అభ్యర్థిగా రాసి తన పుట్టిన తేదీని 2-04-1970గా మార్చుకున్నట్టుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా శ్రీనివాసుల వద్ద ఉన్న రెండు డ్రైవింగ్ లైసెన్సుల్లో రెండు వేర్వేరు పుట్టిన తేదీలు నమోదై ఉండటం కూడా అనుమానాలకు తావిస్తోందనేది సాటి ఉద్యోగుల ఆరోపణ. ఇదంత ఒక ఎత్తయితేఇక ప్రమోషన్ వ్యవహారంలో కూడా అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. 2012లో విడుదలైన మ్యాన్ మజ్దూర్ సీనియారిటీ జాబితాలో సీరియల్ నెంబర్ 24 వై. శ్రీనివాసులు గా నమోదు చేయబడగా, ఆయనకన్నా సీనియారిటీలో ముందున్న సీరియల్ నంబర్ 12 నుంచి నంబర్ 23 వరకు అభ్యర్థులను పక్కనబెట్టి 2017 జూన్ 29న సీరియల్ నంబర్ 24 ఐన శ్రీనివాస్కు స్టేషన్ ఫైర్ ఆఫీసర్గా ప్రమోషన్ ఇవ్వడం పట్ల అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. సీనియారిటీలో ముందున్న పలువురు అభ్యర్థులు తమకు జరిగిన అన్యాయం విషయమై పై అధికారులకు విన్నవించినప్పటికీ, ఆ ఫిర్యాదులను పట్టించుకోలేదని, ఫైర్ ఆఫీసర్గా ప్రమోషన్ పొందాలంటే డిగ్రీ అర్హత తప్పనిసరని నిబంధన ప్రకారం శ్రీనివాసులు సమర్పించిన డిగ్రీ సర్టిఫికెట్పై కూడా వారు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. అధికారుల నుంచి సరైన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ లేకుండానే , లాస్ ఆఫ్ పే లేకుండానే అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నుంచి డిగ్రీ సర్టిఫికెట్ పొందినట్టు తోటి ఉద్యోగుల్లో చర్చ జరుగుతోంది. ఇదే కాకుండా కార్యాలయంలో ఇతర ఉద్యోగులతో ఆయన ప్రవర్తనపై కూడా పలువురు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆయన ప్రవర్తన చాలా కఠినంగా ఉండి ఉద్యోగులను తరచుగా మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని కొందరు ఆరోపిస్తున్నారు. ఒక ఉద్యోగి తీవ్రమైన ఒత్తిడితో బ్రెయిన్ స్ట్రోక్కు గురై కొన్ని నెలలుగా మంచానికే పరిమితవగా, మరో ఉద్యోగి మానసికంగా కుంగిపోయి మరణించినట్టు తోటీ ఉద్యోగస్తులతో పాటు బాధిత కుటుంబ చెబుతున్నారు. చిన్న విషయానికైనా ఉద్యోగులను గంటల తరబడి నిలబెట్టడం, సెలవు కావాలంటే పలుమార్లు వేడుకోవాల్సిన పరిస్థితి ఉందని ఉద్యోగులు వాపోతున్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా పై అధికారులు స్పందించి ఈ అనైతిక ప్రమోషన్ను రద్దు చేయాలని, ఉద్యోగులతో హీనంగా ప్రవర్తిస్తున్న శ్రీనివాస్పై చర్యలు తీసుకోవాలని, అలాగే ఆయన పుట్టిన తేదీ, సర్టిఫికెట్లపై ఉన్న అనుమానాలపై సమగ్ర విచారణ జరపాలని పలువురు ఉద్యోగులు, బాధితులు హైదరాబాద్లోని యూత్ ఫోరం ఫర్ డెమొక్రాటిక్ రైట్స్ సంస్థ( వై ఎఫ్ డి ఆర్ ) అధ్యక్షులు పి బేబీని ఆశ్రయించడంతో రాబోయే రోజుల్లో ఎలాంటి పరిణామాలు ఉంటాయో చూడాలి...

epaper.telanganavanidaily.com
15 Mar 2026 - Page 1

**కొత్తగూడెం (తెలంగాణ వాణి)** నాగర్కర్నూల్ జిల్లా, అమ్రాబాద్ మండలం, దొమలపెంట గవర్నమెంట్ ప్రాజెక్ట్ హై స్కూల్ హెడ్ మాస్టర్ సమాచార హక్కు చట్టం--2005ను ఉల్లంఘిస్తూ, అక్రమార్కులకు అండగా ఉంటూ అవినీతి కార్యకలాపాలకు పాల్పడుతున్నారని వైఎఫ్ డిఆర్ అధ్యక్షురాలు బేబీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆర్.టి.ఐ చట్టం ప్రకారం ఇవ్వాల్సిన సమాచారాన్ని ఇవ్వకుండా, అభ్యర్థుల నుండి భారీ మొత్తంలో లంచాలు తీసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. డబ్బులు తీసుకుని సమాచారం ఇవ్వకుండా అడ్డుకుంటున్నట్లు స్కూల్ కి సంబంధించిన సిబ్బంది ద్వారా విశ్వసనీయ సమాచారం. వేర్వేరు పుట్టినతేదీలతో ప్రమోషన్ పొందిన అధికారికి సంబందించి గతంలో తెలంగాణ వాణి పత్రిక ద్వారా వచ్చిన కథనాలు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. అదే క్రమంలో అనేక విషయాలువెలుగులోకి రాగ ఫైర్ ఆఫీసర్ వై. శ్రీనివాసులు కేసు మళ్లీ ప్రస్తావనకు వచ్చింది. ఆయన రెండు వేర్వేరు పుట్టినతేదీలు, సంవత్సరాలు, రెండు డ్రైవింగ్ లైసెన్సులు చూపిన అంశం అప్పట్లో సంచలనం సృష్టించింది. ఈ కేసుకు సంబంధించి ఒక హైకోర్టు న్యాయవాది ఆర్టిఐ ద్వారా శ్రీనివాసుల వివరాలు కోరగా సదరు పాఠశాల హెడ్మాస్టర్ సమాచారం ఇవ్వకుండా వివిధ కారణాలు చూపుతూ అభ్యర్థిని కాపాడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. హెడ్మాస్టర్ చెప్పిన దాని ప్రకారం అభ్యర్థి శ్రీనివాసులు పాల్వంచ నుండి ఏడాది ఏప్రిల్ 29వ తేదీన తనకు సంబంధించిన సమాచారం ఇవ్వకూడదని లేఖ ఇచ్చినట్లు చెబుతున్నారు. అయితే అదే విషయాన్ని ఏడాది ఏప్రిల్ 30వ తేదీతో చూపిస్తూ, న్యాయవాదికి సమాచారం ఇవ్వలేమని చెప్పడం అనుమానాలకు తావిస్తోంది. అయితే పాల్వంచ నుండి దొమలపెంటకు కేవలం 1రోజులోనే ఆ లేఖ ఎలా చేరిందనే అనుమానం సదరు న్యాయవాది వ్యక్తం చేస్తున్నారు. స్కూల్ సిబ్బంది కొందరు కూడా హెడ్మాస్టర్ భారీగా లంచాలు తీసుకున్నారని అంతర్గతంగా చర్చించుకుంటున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. స్కూల్ అడ్మిషన్ రిజిస్టర్ వంటి రికార్డులు ద్వారా అసలు పుట్టిన తేదీ బయటకు వస్తే తన ఉద్యోగానికి ముప్పు ఏర్పడుతుందని భావించి, సమాచారం ఇవ్వకుండా శ్రీనివాసులు హెచ్ఎం ను మేనేజ్ చేసుకున్నట్లు తెలుస్తోంది. "ఫైర్ "మ్యాన్ నాగార్జునఅభియోగాలు ఇలా ఉన్నాయి. ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు కంటే సీనియారిటీ లిస్టులో తనతోపాటు చాలామంది ముందు ఉన్నప్పటికీ శ్రీనివాసులు పై అధికారులను తప్పుడు పుట్టిన సమాచారాలను డబ్బులతో మేనేజ్ చేసి ముందుగా ప్రమోషన్ తీసుకొన్నాడని ఆరోపించారు . దీనితో గత 8 ఏళ్లుగా ప్రమోషన్ కోసం వేచి చూస్తున్న తమకు అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై స్పందించిన వై ఎఫ్ డి ఆర్ (యూత్ ఫోరమ్ ఫర్ డెమోక్రటిక్ రైట్స్) అధ్యక్షురాలు పి. బేబీ మాట్లాడుతూ,ఈ వ్యవహారంపై విజిలెన్స్ అధికారులు వెంటనే స్పందించి, సంబంధిత రికార్డులను సీజ్ చేసి, పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, హెడ్మాస్టర్ పై సంబంధిత శాఖ అధికారులు కూడా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

# శిక్షణ వల్ల పిల్లలకు ప్రత్యేక కళలలో ప్రావీణ్యం లభిస్తుంది.

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ .**

**- పోలీస్ సమ్మర్ క్యాంప్ ప్రారంభం.**

ఆదిలాబాద్, మే : 04 ( తెలంగాణ వాణి ప్రతినిధి ) "పోలీసులు మీకోసం" అనే కార్యక్రమంలో భాగంగా వేసవికాలంలో పిల్లలకు ఆటవిడుపుగా ఉండాలని మొబైల్ ఫోన్ ఇలాంటి అలవాట్లకు దూరంగా ఉండడానికి, పిల్లలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని చిన్ననాటి నుండి పిల్లలకి, విద్యార్థినీ విద్యార్థులకు వ్యాయామం శిక్షణ అందించి ఉన్నత స్థానాలకు ఎదగాలనే సదుద్దేశంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ దూర దృష్టి, ఆలోచన తో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో 5 చోట్ల ఏకకాలంలో నెలరోజుల పాటు సమ్మర్ క్యాంపును ప్రారంభించడం జరిగింది అని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. ఈ సమ్మర్ క్యాంపు ఆదిలాబాద్ జిల్లా నందు ఆదిలాబాద్ పట్టణంలోని ఏఆర్ హెడ్ క్వార్టర్స్ (270), ఇచ్చోడ పోలీస్ స్టేషన్(90), ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్(80), నార్నూర్ (50), బోథ్ (60) పోలీస్ స్టేషన్లో నందు ఏకకాలంలో ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపు నందు జిల్లా వ్యాప్తంగా దాదాపు 550 మంది విద్యార్థులు పాల్గొని వివిధ అంశాల నందు శిక్షణను తీసుకోనున్నారు. మొదటగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించి, జిల్లా ఎస్పీ మాట్లాడుతూ యువత మరియు చిన్నారులకు ఒకే అంశంపై పదేపదే శిక్షణను అందించడం ద్వారా వారు ఆ కళనందు నిష్ణాతులై ఉన్నత స్థానానికి ఎదుగుతారని తెలిపారు. పోలీసులకు మరియు ప్రజలకు మధ్య ఉన్న సత్సంబంధాలు ఇలాంటి కార్యక్రమాల వల్ల మెరుగుపడతాయని తెలిపారు. ముఖ్యంగా ఆటల వల్ల పిల్లలకు, విద్యార్థినీ విద్యార్థులకు మానసిక శారీరక దృఢత్వం లభిస్తుందని తెలిపారు. సమ్మర్ క్యాంపు ద్వారా పిల్లలకు ఆటవిడుపుగా ఉంటుందని అన్ని రంగాలలో సరైన శిక్షణను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపు పిల్లలను మంచి మార్పును తీసుకువస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ, సహకరించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. ఈ సమ్మర్ క్యాంపు నందు పోలీసుల ఆధ్వర్యంలో టేబుల్ టెన్నిస్, ఆర్చరీ, యోగ, కరాటే, కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, బాస్కెట్ బాల్, పిఈటీ తోపాటు సమ్మర్ క్యాంపులో కొన్ని ప్రత్యేకమైన రోజులలో పోలీస్ స్టేషన్ సందర్శన, నిర్వహణ, జైలు సందర్శన, పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జాగిలాల పనితీరు పై ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. తదుపరి జిల్లా ఎస్పీ చిన్నారులకు ప్రత్యేక శిక్షణ అధ్యాపకులచే అందిస్తున్న కరాటే విభాగాన్ని సందర్శించి, ప్రత్యేకంగా కరాటే, యోగ, పి ఈ టి, వాలీబాల్, ఆర్చరీ నిష్ణాతులచే ప్రత్యేకంగా శిక్షణను అందించనున్నట్లు తెలిపారు. చిన్నారులతో కలిసి ఆర్చరీ, వాలీబాల్ ఆడి సమ్మర్ క్యాంపును



ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, డీఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్రవర్ధన్, మావల ఎస్ హెచ్ ఓ రాహుల్ కాంత్ , ఇన్స్పెక్టర్లు కె నాగరాజు, బి సునీల్ కుమార్, ప్రేమ్ కుమార్,జి శ్రావణ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, ఎన్ చంద్రశేఖర్, కరాటే మాస్టర్ ప్రవీణ్, యోగ మాస్టర్ చైతన్య, పీఈటి సందీప్, రిజర్వ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఇంద్రవెల్లి నందు ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే , ఇచ్చోడా నందు సీఐ బండారి రాజు, బోథ్ సీఐ డి గురుస్వామి, నార్నూర్ నందు సిఐ అంజమ్మ చేతుల మీదుగా ఈ సమ్మర్ క్యాంపులు ప్రారంభం జరిగింది.

# పేదింటి ఆడబిడ్డ పెళ్లికి పుస్తెమెట్టలు పంపిన మాజీ ఎమ్మెల్యే



ఎల్లారెడ్డి మే 04 (తెలంగాణ వాణి ప్రతినిధి) ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని తాడ్వాయి మండలం తాడ్వాయి గ్రామానికి చెందిన మెట్టు యాదవ్వ కుమార్తె ప్రియాంక పెళ్లి కుదిరిందని, కానీ పెళ్లి చేసేంత స్తొమత లేదని బాధపడుతూ స్థానిక సర్పంచ్ మెట్టు విజయ రాములు మరియు బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ముదాం నర్సింలు ని కలిసి సహాయం చేయాలని కోరింది. అనంతరం స్థానిక నాయకులు ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్ సంప్రదించగా వెంటనే స్పందించి పేదింటి ఆడబిడ్డకు అండగా ఉన్నామని భరోసా ఇచ్చి పెళ్లికి పుస్తె మెట్టలు పంపిస్తా అని అన్నారు. నేడు ఇచ్చిన మాట ప్రకారం మాజీ ఎమ్మెల్యే ఆదేశానుసారం బి.ఆర్.ఎస్ నాయకులు వారి ఇంటికీ వెళ్లి పెళ్లికూతురు ప్రియాంక కు పుస్తె మెట్టలు అందించారు. పెళ్లి కూతురి తండ్రి చిన్నప్పుడే చనిపోయారు దానితో కుటుంబ భారం ఆమె తల్లి తీసుకొని చాలా కష్టాలు పడి ముగ్గురు కుమార్తెలను సాదుకుని ఇద్దరు కుమార్తెల పెళ్లిళ్లు ఎంతో కష్టంతో చేసింది. అదేవిధంగా చిన్న కుమార్తె పెళ్లి కుదరడం ఒకవైపు సంతోషంగానే ఉన్న పెళ్లికి అయ్యే ఖర్చు కోసం బాధపడుతున్న వారికీ అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే సురేందర్, స్థానిక బిఆర్ఎస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ నర్సింలు, సర్పంచులు విజయ రాములు, మంగారెడ్డి, చంద్రారెడ్డి, నర్సింలు, తాజోద్దీన్ ఉన్నారు.

# కన్నుల పండుగగా బీరప్ప విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం



నిర్మల్-బిద్రెల్లి (తెలంగాణ వాణి ప్రతినిధి) నిర్మల్ జిల్లా బాసర మండలం బిద్రెల్లి గ్రామంలో శ్రీ బీరప్ప దేవుని ఆలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి.విట్టల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని ఉత్సవం కన్నుల పండుగగా సాగింది. ఈ కార్యక్రమంలో బాసర సర్పంచ్ వెంకటేష్ గౌడ్,కీర్గుల్ బి మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి,బిద్రెల్లి మాజీ సర్పంచ్ దిగంబర్,బాసర మాజీ సర్పంచ్ లక్ష్మణ్ రావు, ఏఎంసీ డైరెక్టర్ సుధాకర్ ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కేరళలో కాంగ్రెస్ చారిత్రాత్మక విజయం

యూడీఎఫ్ మద్దతుదారులకు, కేరళ ప్రజలకు తెలంగాణ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను' అని ఆయన పేర్కొన్నారు. కేరళ ఓటర్లు అభివృద్ధిని, ప్రజాస్వామ్య విలువలను నమ్మి కాంగ్రెస్కు పట్టం కట్టారని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ, కేరళ రాష్ట్రాలు పురోగతి విలువలు, ప్రజాస్వామ్య సిద్ధాంతాలు కలిగిన గొప్ప రాష్ట్రాలని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. గత దశాబ్ద కాలంగా నిరాశ, నమ్మకద్రోహానికి గురైన కేరళ ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉజ్వల భవిష్యత్తును పొందబోతున్నారని అన్నారు. తెలంగాణలో ఇప్పటికే ప్రజా ప్రభుత్వం కొనసాగుతుండగా ఇప్పుడు కేరళలో కూడా కాంగ్రెస్ అధికారం చేపట్టడం ద్వారా రెండు రాష్ట్రాలు అభివృద్ధిలో కలిసి నడుస్తాయని ఆయన స్పష్టం చేశారు.

# "అమ్మ" ఫుల్ హ్యాపీ

సమయం వచ్చిందని ఆమె చేసిన కామెంట్స్ టీఆర్ఎస్ ఆలోచనను స్పష్టం చేస్తున్నాయి. కొత్తగా పార్టీ పెట్టిన తను కొత్త ఆలోచనలతో వస్తున్నానని ప్రజలకు మంచి చేసే తమలాంటి వారిని ప్రజలు ఆదరించాలని చెబుతున్నారు.బీఆర్ఎస్తో విభేదించిన కవిత గత నెలలోనే టీఆర్ఎస్ పేరుతో కొత్త పార్టీ పెట్టారు. ఐదు ముఖ్యమైన లక్ష్యాలతో పార్టీ పెట్టినట్టు వెల్లడించారు. వాటి కోసం తాను పోరాడతానని చెప్పుకొచ్చారు. ఇప్పుడు తమిళనాడులో కూడా పార్టీ పెట్టిన రెండేళ్లలోనే ప్రజలకు చేరువైన టీవీకే మాదిరిగానే తాను కూడా ప్రజలు చేరువ అయ్యేందుకు కవిత ప్రయత్నిస్తున్నారు. అందుకే కొత్త తరం ఆలోచనలతో వస్తున్న తమ లాంటి వారికి ప్రజలు ఛాన్స్ ఇవ్వాలని సూచిస్తున్నారు. ఇదే విషయాన్ని తన సోషల్ మీడియా పోస్టు ద్వారా చెప్పుకొచ్చారు.

# భయం నీడ నుంచి బెంగాల్కు విముక్తి

మరణాలు అనే వార్తలు వచ్చేవి. కానీ ఈసారి ప్రశాంతంగా ఓటింగ్ జరిగింది. ఓటింగ్ సమయంలో ఒక్క ప్రాణం కూడా పోలేదు. ప్రజాస్వామ్య పండుగలో ప్రజల గొంతు వినిపించింది. తొలిసారిగా భయంపై ప్రజాస్వామ్యం గెలిచింది" అని ఆయన పేర్కొన్నారు. ఇకపై బెంగాల్లో హింస, ప్రతీకార రాజకీయాలకు స్వస్తి పలికి, శాంతియుత వాతావరణంలో అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్ని పార్టీలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రతిపక్షాలపై, ముఖ్యంగా కాంగ్రెస్పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "నారీ శక్తి వందన్ అధినియం"ను వ్యతిరేకించిన కాంగ్రెస్, డీఎంకేలను మహిళా ఓటర్లు శిక్షించారని అన్నారు. "అడవుల్లో అంతరించిపోతున్న మావోయిజం ఇప్పుడు కాంగ్రెస్లో పాతుకుపోయింది. ఆ పార్టీ 'అర్బన్ నక్సల్స్' ముఠాలా మారింది. ప్రపంచం తిరస్కరించిన కమ్యూనిజం భావజాలంతో కాంగ్రెస్ చేతులు కలుపుతోంది" అని సంచలన ఆరోపణలు చేశారు. దేశ సంస్కృతి, ఆకాంక్షలను అర్థం చేసుకోలేక కాంగ్రెస్ రోజురోజుకూ కుంచించుకుపోతోందని విమర్శించారు. సమాజ్వాదీ పార్టీ కూడా మహిళా వ్యతిరేక విధానాల వల్ల వారి ఆగ్రహాన్ని ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. తన ప్రసంగంలో ప్రధాని మోదీ గంగా నదితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు గంగా నది ప్రవహించే అన్ని రాష్ట్రాల్లో (ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బీహార్, బెంగాల్) ఇప్పుడు బీజేపీ-ఎన్డీయే అధికారంలో ఉండటం గర్వకారణమని అన్నారు. 2014లో కాశీలో నామినేషన్ వేసేందుకు వెళ్లినప్పుడు, "నన్ను ఎవరూ పిలవలేదు, నన్ను ఎవరూ పంపలేదు సాక్షాత్తు గంగా మాతే నన్ను పిలిచింది" అని చెప్పిన మాటలను ఆయన గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు గంగా మాత ఆశీస్సులు పార్టీపై ఉన్నాయని, అదే అనుభూతి కలుగుతోందని తెలిపారు. "వికసిత్ భారత్ ఏ2047" లక్ష్య సాధనలో తూర్పు భారతదేశం పాత్ర అత్యంత కీలకమని ప్రధాని మోదీ నొక్కి చెప్పారు. "పాత రోజుల్లో అప్పటి బీహార్, బెంగాల్, ఒడిశా భారత గొప్పతనానికి మూడు స్తంభాలుగా ఉండేవి. కళింగ (ఒడిశా) సముద్ర వాణిజ్యంలో, అంగ (బీహార్) పత్తి, పట్టు వ్యాపారంలో, బంగ (బెంగాల్) సాంస్కృతిక కేంద్రంగా విలసిల్లాయి. వికసిత్ భారత్ సాధించాలంటే ఈ మూడు స్తంభాలను పునరుజ్జీవింపజేయాలి. ఈ మూడు రాష్ట్రాలు అభివృద్ధి పథంలో పయనించేందుకు బీజేపీపై విశ్వాసం ఉంచడం సంతోషంగా ఉంది" అని ఆయన అన్నారు. విజయం సాధించిన ఇతర పార్టీలకు అభినందనలు తెలుపుతూ, కేంద్ర ప్రభుత్వం వారికి పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు.

# విజయ్కి ఫోన్ చేసి అభినందనలు తెలియజేశా

పార్టీ పని చేస్తుందని హామీ ఇచ్చారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ 100కు పైగా స్థానాల్లో విజయం సాధించింది. డీఎంకే 70కి పైగా, అన్నాడీఎంకే 50కి పైగా స్థానాలతో సరిపెట్టుకున్నాయి. పశ్చిమ బెంగాల్, అసోం రాష్ట్రాలలో బీజేపీ, మిత్రపక్షాలు విజయం సాధించాయి. కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ అధికారం చేజిక్కించుకుంది.

# కేసీఆర్పై రాజకీయంగానే కవిత విమర్శలు

కనిపిస్తోంది. కవిత తన రాజకీయ అడుగులను స్వతంత్రంగా వేయడం ప్రారంభించినప్పటి నుండి, కేసీఆర్ కుటుంబంలో అంతర్గత విభేదాలు తారాస్థాయికి చేరాయి. తన తండ్రి తనతో మాట్లాడి నెలలు గడుస్తోందని కవిత స్వయంగా అంగీకరించడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. గతంలో కవిత లేకుండా కేసీఆర్ ఏ కార్యక్రమం చేసేవారు కాదు, కానీ ఇప్పుడు కుటుంబ వేడుకలకు సైతం ఆమెకు సమాచారం అందడం లేదని తెలుస్తోంది. కేసీఆర్ మౌనం కేవలం రాజకీయ అసమ్మతి మాత్రమే కాదు, అది ఒక తండ్రిగా ఆయనలో ఉన్న అసహనాన్ని , వ్యూహాత్మక దూరాన్ని సూచిస్తోంది. కవిత ప్రతిపాదిస్తున్న రాజకీయం వేరు - వ్యక్తిగతం వేరు అనే సూత్రాన్ని కేసీఆర్ మరియు, కేటీఆర్ పాటించేందుకు సిద్ధంగా లేరు. తెలంగాణ రాజకీయాల్లో దశాబ్దాల పాటు ఏకఛత్రాధిపత్యం వహించిన వారిద్దరికీ, సొంత కుటుంబ సభ్యురాలే గళం విప్పడం మింగుడుపడటం లేదు. రాజకీయ విమర్శలను వ్యక్తిగత ద్రోహంగా భావించే సంప్రదాయం ఉండటంతో, కవిత తీరును వారు కుటుంబ చీలికగా పరిగణిస్తున్నారు. ఫలితంగా, కవితను ఒంటరిని చేయడం ద్వారా ఆమెపై ఒత్తిడి పెంచాలని చూస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కుటుంబం దూరం పెట్టినా, కవిత తన రాజకీయ లక్ష్యం నుండి వెనక్కి తగ్గడం లేదు. రాజకీయంగా కేసీఆర్ తప్పులను ఎత్తిచూపుతూనే ఉంటాను ప్రజల పక్షాన నా పోరాటం ఆగేది లేదు అని ఆమె కుండబద్దలు కొట్టారు. తండ్రి ఇమేజ్ నుండి బయటకు వచ్చి, తనకంటూ ఒక సొంత అస్తిత్వాన్ని నిర్మించుకునే క్రమంలో ఆమె ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు. ఆమె స్థాపించిన తెలంగాణ రక్షణ సేన రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ఓటు బ్యాంకుపైనే గురి పెట్టింది. కల్వకుంట్ల కుటుంబంలో ఏర్పడిన ఈ చీలిక కేవలం ఒక ఇంటి సమస్య కాదు, ఇది తెలంగాణ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చే అవకాశం ఉంది. కవితను పూర్తిగా దూరం పెట్టడం వల్ల కేసీఆర్ నష్టపోతారా? లేక కుటుంబ మద్దతు లేకుండా కవిత రాజకీయంగా నిలదొక్కుకోగలరా? అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఏదేమైనా, ఒక కూతురిగా తండ్రిని గౌరవిస్తూనే, ఒక నాయకురాలిగా ఆయన రాజకీయాలను ఎండగట్టడం అనేది భారతీయ రాజకీయాల్లో ఒక అరుదైన , సాహసోపేతమైన ప్రయోగమని అనుకోవచ్చు. కవిత పోరాటం ఇప్పుడు కేవలం ప్రత్యర్థి పార్టీలపై మాత్రమే కాదు, తనను నిరాకరిస్తున్న తన సొంత కుటుంబ వ్యవస్థపై కూడా సాగుతోంది. ఈ వారసత్వ యుద్ధం చివరకు ఎక్కడికి దారితీస్తుందో చూడాలి.

# వేములవాడలో శ్రీ భీమేశ్వర స్వామి దర్శనం చేసుకున్న జిల్లా కలెక్టర్



**రాజన్న** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి విచ్చేసిన కలెక్టర్ ఆలయ అర్చకులు, వేద పండితులు సంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.స్వామివారి మండపంలో కలెక్టర్ స్వామి-అమ్మవార్ల శేషవస్త్రం, లడ్డు ప్రసాదం, ఆశీర్వచనం అందించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ జి. అశోక్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కటికనపల్లిలో టీబీ నిక్షయ్ శివిర్



ధర్మారం: మే 04 (తెలంగాణ వాణి ) పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని కటికనపల్లి గ్రామంలో టీబీ నిక్షయ్ శివిర్ కార్యక్రమం పేస్ 2 క్రింద చెస్ట్ ఎక్స్రే క్యాంపు నిర్వహణలో భాగంగా ధర్మారం మండల మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఇవి వ్యాధి నిర్ధారణ కై మొబైల్ ఫోర్ టేబుల్ ఎక్స్రే నిర్వహించారు. ఈ క్యాంపులో 127 మందికి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ కై పంపించడం జరిగిందని మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుస్మిత తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేపూరి లచ్చయ్య, ఉప సర్పంచ్ భువనగిరి అజయ్ కుమార్, వార్డు సభ్యులు, పెద్దపల్లి నుండి ఎస్టిఎస్ తిరుపతి, ఎం.ఎల్.హెచ్.పి డాక్టర్, హెచ్ ఈ ఓ నరసింహా రెడ్డి, హెచ్ఎస్ దేవి విజయ, ఏఎన్ఎం స్వరూప,రాజమణి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు అవగాహనా సదస్సు



ఇబ్రహీంపట్నం మే 4 (తెలంగాణ వాణి విలేకరి) జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఇబ్రహీంపట్నం,గోధుర్, వర్షకొండ,వేములకుర్తి రైతు వేదికలలో రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రైతులకి నేల ఆరోగ్యం యాజమాన్యం,సాయిల్ హెల్త్ కార్డ్ ఉపయోగాలు,మట్టి నమూనా సేకరించే విధానం,నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులపైన అవగహన జీవన ఎరువులు, పచ్చిరొట్ట ఎరువుల వాడకం,నానో యూరియా,నానో డి ఎ పిఅవగాహన,వంటి అంశాలపైన కోరుట్లఏ డి ఏ రమేష్ అవగాహన కల్పించారు.మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ మాట్లాడుతూ మార్కెట్ లో డిమాండ్ కలిగిన తెలంగాణ సోనా, జైశ్రీరామ్,సిద్ధి వంటి సన్న రకాలు సాగు చేయాలి అని పంట కి అవసరమైన 16 రకాల పోషకాలు పైన అవగహన,యూరియా అప్ లో యూరియా బుకింగ్ పైన అవగహన,వరి పంట అవశేషాల యాజమాన్యం గురించి అవగాహన కల్పించారు. అనంతరం సాయిల్ హెల్త్ కార్డు లు పలువురు రైతులకి సర్పంచ్ లు బండి రాజేష్,బద్దం గోపి, కాశీ రెడ్డి భాస్కర్ రెడ్డి,తరి రామానుజం,పోనకంటి వెంకట్ లు అందచేశారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ లు నాంపల్లి రమేష్,రాపెల్లి మహేష్, ఓంకార్ లక్ష్మన్,బర్మా మల్లయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ దామెర శ్రీనివాస్, ఏ ఈ ఓ లు వినోద్, సాగర్,సాయికృప, రవళిక, హెచ్ ఈ ఓ శ్రీలత,ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక పై అత్యాచార యత్నం కేసులో సంచలన తీర్పు.

**- నిందితునికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష .. రూ 15000 జరిమాన**

**- బాధిత మైనర్ బాలికకు రూ.3 లక్షల రూపాయలు పరిహారం**

**- జిల్లా జడ్జి రత్న పద్మావతి**

జగిత్యాల:మే 04(తెలంగాణ వాణి ప్రతినిధి) ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలోకి చెందిన మైనర్ బాలికను 60 ఏళ్ల నిందితుడు సయ్యద్ అప్సర్ అనే వ్యక్తి అత్యాచార యత్నం చేసిన ఘటనలో నిందితుడిపై పోక్సో చట్టం కింద, 2023 లో మల్యాల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయగా అప్పటి డీఎస్పీ వెంకట స్వామి దర్యాప్తు చేసి ఫాస్ట్రాక్ కోర్టుకు ఆధారాలు సమర్పించగా పిపి కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షులను ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి రత్న పద్మావతి నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారగార శిక్ష, రూ.15000 జరిమానా, బాధిత బాలికలకు రూ 3 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని పోలిసులు, ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ వేగవంతగా జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేసులో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పీపీ బిట్ల నర్సయ్య , ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ డీఎస్పీ వెంకటస్వామి, అప్పటి ధర్మపురి ఎస్.ఐ దత్తాద్రి, సియంసి ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ శ్రీధర్, సియంసి కానిస్టేబుల్ శ్రీధర్, కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# కొనయిపల్లి లో అగ్ని ప్రమాదం
# - తృటిలో తప్పిన పంట నష్టం




వేములవాడ, మే 4 (తెలంగాణ వాణి ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని కొనయిపల్లి గ్రామంలో సోమవారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. పంట పొలాల్లో రైతు ఒడ్లు కాల్చుతున్న సమయంలో అకస్మాత్తుగా మంటలు పక్కనే ఉన్న పొలాలకు వ్యాపించాయి. గాలి వేగం కారణంగా మంటలు విస్తరించడంతో రైతులు భయాందోళనకు గురయ్యారు. స్థానికులు వెంటనే స్పందించి మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నించారు.సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని అగ్నిని పూర్తిగా అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో పెద్ద ప్రమాదం తప్పినప్పటికీ, ఎలాంటి పంట నష్టం జరగలేదని రైతులు తెలిపారు.

# నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి.



ఇబ్రహీంపట్నం మే 4 (తెలంగాణ వాణి విలేకరి) ప్రజా క్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి సహాయనిది పేద ప్రజలకు అండగా నిలిచి ఆదుకుంటుందని, తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిఆద్వర్యంలో ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందనికోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొడిమ్యాల దీపక్ రాజ్ తెలిపారు.ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందినఓద్దె రాజు,పడాల సురేష్ కిమంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొడిమ్యాల దీపక్ రాజ్, ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైండ్ల శ్రీకాంత్,కళ్లెం శ్రీను, నవీన్,మల్లేష్,రణధీర్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను బాలికలకు సురక్షిత ప్రాంతాలుగా తీర్చిదిద్దాలి

**హసన్ పర్తి ఎంపీడీవో సుమనవాణి**




హసన్ పర్తి (తెలంగాణ వాణి ప్రతినిధి) గ్రామాలను బాలికలకు సురక్షిత ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు మనందరం కృషి చేయాలని హసన్ పర్తి ఎంపీడీవో సుమనవాణి అన్నారు.సోమవారం హసన్ పర్తి మండల కేంద్రంలోని సంస్కృతి విహార్ లోని సెమినార్ హాల్ లో సెర్ప్ –డిఆర్ డిఏ ఆధ్వర్యంలో కిశోర బాలికల కోసం స్నేహ సమ్మర్ క్యాంప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీడీఓ సుమన వాణి మాట్లాడుతూ సెర్ప్ ఆధ్వర్యంలో ప్రణాళిక బద్ధంగా అమలవుతున్న ఈ సమ్మర్ క్యాంపులో పెద్ద సంఖ్యలో టీనేజ్ బాలికలు ఉత్సాహంగా పాల్గొంటారని తెలిపారు.ఈ సందర్భంగా సెర్ప్ ఏపీఎం దాసరి నారాయణ మాట్లాడుతూ...మే 2 నుండి జూన్ 10 వరకు నిర్వహించబడుతున్న ఈ సమ్మర్ క్యాంపులో కిషోర్ బాలికల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని ప్రత్యేకంగా రూపొందించారన్నారు. వివిధ సెషన్ ల ద్వారా బాలికలకు ఆరోగ్యం,భద్రత, విద్య,జీవన నైపుణ్యంపై అవగాహన కల్పిస్తున్నారన్నారు.క్యాంప్ లో భాగంగా బాల్యవివాహాల నిర్మూలన,రక్తహీనత వంటి ఆరోగ్య సమస్యలపై చర్చలు జరుగుతాయని తెలిపారు.అదేవిధంగా బాలికలు ఎదుర్కొంటున్న వ్యక్తిగత, సామాజిక సవాళ్ళను ఎదుర్కొనే విదంగా షీ టీమ్స్ సహకారంతో భద్రతపై అవగాహన కల్పిస్తున్నారన్నారు. క్రీడలు, యోగ, స్మార్ట్ఫోన్ వినియోగం, సైబర్ భద్రత, ఉన్నత చదువులు, కెరీర్ గైడెన్స్ పై దిశా నిర్దేశం చేయనున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుమన వాణి, ఎస్సై దామెరుప్పుల దేవేందర్,ఎంఇఓ శ్రీనివాస్,డిఎస్డబ్ల్యూ సునీత, ఐసిడిఎస్ సూపర్ వైజర్ శిరీష, డి హెచ్ ఇ డబ్ల్యూ కళ్యాణి, డీపీఎం పద్మప్రియ ఏపీఎం దాసరి నారాయణ, మండల సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు స్వప్న, అనిత, రమాదేవి, సెర్ప్ సీసీ లు దుర్గం అనురాధ, నరహరి, అరుణ, పద్మ, గ్రామ సంఘాల ప్రతినిధులు, వివోఏ లు, అంగన్వాడీ టీచర్స్, ఆశాలు బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# కేరళలో యుడిఎఫ్ ఘన విజయం వెనుక రేవంత్ రెడ్డి, పొంగులేటి కృషి

**రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల**



పాల్వంచ (తెలంగాణ వాణి) ఇటీవల కేరళ రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విస్తృత ఎన్నికల ప్రచారం వల్లనే కాంగ్రెస్ ( యు డి ఎఫ్) ఘన విజయం సాధించిందని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కేరళలో కాంగ్రెస్ పార్టీ విజయం పట్ల కొత్వాల హర్షం తెలిపారు. ఎన్నికల ప్రచారం నిర్వహించి ఘన విజయంలో పాలుపంచుకున్న రేవంత్ రెడ్డి, పొంగులేటి లకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించిన కేరళ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షితులవుతున్నారనటానికి కేరళ విజయం నిదర్శనమని అన్నారు. ఎవరెన్ని కుయుక్తులు పన్నినా దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీకె మద్దతు తెలుపుతున్నారన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయం అనీ, దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ ఎన్నిక అవ్వడం ఖాయం అనీ కొత్వాల అన్నారు.

# పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులను సత్యం స్వచ్ఛంద సంస్థ సన్మానం



కొత్తగూడెం (తెలంగాణ వాణి) సత్యం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నెకంటి సంజీవరాజు ఆధ్వర్యంలో కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో గల 28వ డివిజన్ నందు ఇటీవల వెల్లడించిన పదవ తరగతి ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు ఆదివారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి, కోనేరు ట్రస్ట్ చైర్మన్,జకోనేరు పూర్ణచంద్రరావు( పూర్ణ), 28వ డివిజన్ కార్పొరేటర్ జల్లి శ్రీలక్ష్మి, గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోనేరు పూర్ణచందర్రావు మాట్లాడుతూ పదవ తరగతి అనేది భవిష్యత్తు జీవితానికి మైలురాయి అని



భవిష్యత్తులో తమకు ఇష్టమైన చదువులు చదువుకొని ఎలాంటి ఒత్తిడిలకు లోనవ్వకుండా ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ప్రైవేట్ కాలేజీలలో కానీ ఇతరత్రా కానీ పేద విద్యార్థిని విద్యార్థులకు ఏ అవసరం వచ్చిన కోనేరు ట్రస్టు ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అలాగే 28వ డివిజన్ కార్పొరేటర్ జల్లి శ్రీ లక్ష్మి మాట్లాడుతూ విద్య పట్ల ప్రతి ఒక్కరు మక్కువ చూపి ఉన్నత చదువులు చదవాలని సూచించారు. కుటుంబానికి ఆర్థిక భరోసా అందించి తల్లిదండ్రులకు సహాయపడాలని కష్టంగా కాకుండా ఇష్టంగా చదువుకొని మంచి ఉద్యోగాలు సంపాదించి ఆర్థికంగా నిలదొక్కుకోవాలని పిలుపునిచ్చారు. కుటుంబానికి,ప్రాంతానికి, జిల్లాకు,మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ యొక్క సన్మానం ద్వారా విద్యార్థులందరూ ప్రోత్సహించబడి భవిష్యత్తు చదువులకై ఓ లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు కొనసాగాలని వారు తెలిపారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో శాలువా కప్పి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సత్యం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నెకంటి సంజీవరాజు, బంగారి అరుణ్ , కంచం నాగయ్య, కంచం గురువులు, సామల మల్లికార్జున్, ఆనంద్, కంచం సందీప్ యాదవ్, షబ్బీర్,

# గెజిట్‌లో నేతకాని కులం పేరు మాయం

**- నేతకాని కులం 'అస్తిత్వ' పోరాటం**

**- పాలకుల నిర్లక్ష్యంపై జాడి ఈశ్వర్ నేతకాని ఆగ్రహం**

ములుగు (తెలంగాణ వాణి) తెలంగాణ గడ్డపై గోదావరి తీర వెంబడి,ప్రకృతి ఒడిలో జీవించే అరుదైన అడవి తెగ 'నేతకాని' కులం నేడు ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడింది. అడవి బిడ్డలుగా, చేనేత వారసులుగా భారతీయ సంస్కృతికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన తమ కులాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు విస్మరించడం అత్యంత దారుణమని తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడి ఈశ్వర్ నేతకాని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

### విశిష్ట సంస్కృతి వీడని పోరాటం:

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేతకాని కులం కేవలం ఒక సమూహం కాదని, అది ఒక అద్భుతమైన జీవన సంస్కృతికి చిరునామా అని కొనియాడారు. "మా సంప్రదాయాలు మిగిలిన కులాల కంటే భిన్నమైనవి. మా పెళ్లిళ్లు పీటలపై జరగవు; తరతరాలుగా మేము బట్టలు నేసిన 'ధోనుగ కర్ర' మీదనే మా వివాహ వేడుకలు జరుగుతాయి. బతుకమ్మ పండుగను కూడా దసరా సమయంలో కాకుండా, దసరా పండుగలు అయిన తర్వాత మాకు బ్రతుకులో వెలుగులు నింపిన ప్రత్యేక మాసంలో 'దీపావళి బతుకమ్మ' పేరుతో వరంగల్ సీతంపేటలో మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా జరుపుకుంటాం. అలాగే 'పోలాల అమావాస్య' మా ముఖ్యమైన కుల పండుగ. చనిపోయిన పెద్దల గౌరవ కార్యక్రమాలు, ఎడ్లను పూజించడం, ఎడ్ల మట్టి ప్రతిమలను తయారు చేసి గంగమ్మ ఒడికి చేర్చడం మా సంస్కృతిలో భాగం" అని వివరించారు.

### అడవి తెగ హస్తకళలు - పాలకుల నిర్లక్ష్యం:

"మొట్టమొదటిసారి దొడ్డు బట్టలు నేసింది మా నేతకాని కులమే. అడవిలో దొరికే కంక బొంగులు, తీగలతో తట్టలు, బుట్టలు అల్లడం.. కోపిరితో నులక మంచాలు తయారు చేయడం.. చేపల వలలు, అడవి నారతో తాళ్లు సిద్ధం చేయడం వంటి హస్తకళల్లో మా వారు సిద్ధహస్తులు. ప్రకృతిని నమ్ముకుని బతికే అడవి తెగ మాది. చేనేత నుండి పుట్టిన నేతకాని తెగ మాది. కానీ నేడు పాలకులు మమ్మల్ని అధికారిక రికార్డుల నుంచి తుడిచిపెట్టేస్తూ, మా అస్తిత్వాన్ని దెబ్బతీస్తున్నారు" అని వాపోయారు.

### గెజిట్ గందరగోళం - నిరుద్యోగుల ఆవేదన:

తెలంగాణ, మహారాష్ట్ర, ఛతీస్‌గఢ్ సరిహద్దుల్లోని గోదావరి ప్రాంతాల్లో మాత్రమే నివసించే మా జాతికి కుల గణనలో చోటు కల్పించకపోవడం అన్యాయమని జాడి ఈశ్వర్ నేతకాని మండిపడ్డారు. కేంద్ర గెజిట్‌లో 'మాల సాలె', 'నెట్కాని' అని తప్పుగా ఉండటం వల్ల కేంద్ర ఉద్యోగాలకు, ఉన్నత చదువులకు దరఖాస్తు చేసేటప్పుడు మా యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనివల్ల వందలాది మంది భవిష్యత్తు అంధకారమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.




### ప్రభుత్వాలకు ప్రధాన డిమాండ్లు:

**కుల గణన సవరణ:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే రికార్డులను సవరించి 'నేతకాని' పేరుతో అధికారికంగా లెక్కలు విడుదల చేయాలి.

**అసెంబ్లీ తీర్మానం:** రాష్ట్ర ప్రభుత్వం మా కులం పేరును గెజిట్‌లో చేర్చడంపై అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్ర గెజిట్‌లో 'నేతకాని' పేరు వచ్చేలా ఒత్తిడి తీసుకురావాలి. కేంద్ర ప్రభుత్వం కూడ నేతకాని పేరుని గెజిట్లో చేర్చాలి.

**ఏజెన్సీ హక్కులు:** అడవి తెగగా గుర్తించి, మాకు రాజ్యాంగబద్ధంగా అందాల్సిన అన్ని ఏజెన్సీ ఫలాలు, హక్కులు తక్షణమే అమలు చేయాలి.

**ప్రత్యేక జీవో:** ఏజెన్సీ ప్రాంత హక్కులు వర్తించేలా చదువు, ఉద్యోగాల దరఖాస్తుల్లో 'నేతకాని' అనే పేరు మాత్రమే చెల్లుబాటయ్యేలా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు జీవో జారీ చేయాలి.

**హెచ్చరిక:** "మాది గోదావరి తీరంలో పోరాడి బతికిన నేతకాని తెగ జాతి. మమ్మల్ని కేవలం ఓటు బ్యాంకుగా చూస్తే సహించేది లేదు. మా హక్కులను విస్మరిస్తే తెలంగాణ వ్యాప్తంగా ఉన్న నేతకాని బిడ్డలను ఏకం చేసి చలో అసెంబ్లీ, చలో ఢిల్లీ వంటి ఉధృత పోరాటాలకు వెనకాడబోము" అని జాడి ఈశ్వర్ నేతకాని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.

తెలంగాణ వాణి
RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY
మంగళవారం, మే 5, 2026

# కాకతీయ విశ్వవిద్యాలయంలో మీ అరుణ ప్రాంగణ నియామకాలు



హసన్ పర్తి (తెలంగాణ వాణి ప్రతినిధి) కాకతీయ విశ్వవిద్యాలయ ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో మే 6వ తేదీ (బుధవారం) ఉదయం విశ్వవిద్యాలయ కెమిస్ట్రీ విభాగంలో హైదరాబాద్‌కు చెందిన అనలిస్ ల్యాబ్ ఆధ్వర్యంలో ప్రాంగణ నియామకాలు నిర్వహించనున్నట్లు ప్లేస్‌మెంట్ సెల్ సంచాలకులు డాక్టర్ చిర్రా రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నియామకాలకు పీజీ బయోటెక్నాలజీ, పీజీ మైక్రోబయాలజీ, డిగ్రీ బయోటెక్నాలజీ, మైక్రోబయాలజీ, పీజీ కెమిస్ట్రీ, బి.ఫార్మసీ విభాగాల ఫ్రెషర్స్ అర్హులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో కెమిస్ట్రీ విభాగాధిపతి ఆచార్య ఎన్. వాసుదేవ రెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, డాక్టర్ పి. వెంకటయ్య, డాక్టర్ టి. శాస్త్రి, డాక్టర్ కే. సుజాత తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పిల్లలకు వేసవి క్రీడా శిభిరం ప్రారంభం



మందమర్రి టౌన్ మే 04 (తెలంగాణ వాణి విలేకరి) సింగరేణి ఆధ్వర్యంలో మందమర్రి ఏరియాలో కార్మికుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వేసవి క్రీడా శిబిరాన్ని ఏరి యా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ సోమవా రం ఘనంగా ప్రారంభించా రు. ఈ సందర్భంగా జీ.ఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, వారిలోని ప్రతిభను వెలికితీసేందుకే సంస్థ ఈ 25 రోజుల శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. నిపుణులైన కోచ్‌లతో శిక్షణ ఇప్పించి, క్రీడాకారుల శారీరక దృఢ త్వానికి సంస్థ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఏరియా వ్యాప్తంగా వివిధ మైదానాలలో వేసవి క్రీడ లు నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. మందమర్రి సింగరేణి హైస్కూల్ గ్రౌండ్ లో వాలీబాల్, ఫుట్‌బాల్ క్రీడల్లో 45 మంది విద్యా ర్థులు పాల్గొన నున్నా రని, రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో బాస్కెట్ బాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో 45 మంది విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. అదేవిధంగా సోమగూడెం భరత్ కాలనీ గ్రౌండ్ లో ఫుట్‌బాల్, వాలీబాల్ క్రీడల్లో 45 మంది, బెల్లంప ల్లి ఏ.ఎం.సి--02 గ్రౌండ్లో ఫుట్‌బాల్ శిక్షణలో 25 మంది విద్యార్థులు పాల్గొం టున్నారని తెలిపారు. ఈ శిబిరం మొత్తం 25 రోజుల పాటు 160 మంది విద్యా ర్థులకు శిక్షణ కొనసాగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం జి ఎల్.ప్రసాద్, ఏఐటియుసి మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సి.ఎం. ఓ.ఏ.ఐ ప్రెసిడెంట్ రమేష్, డబ్ల్యూ పి ఎస్ అండ్ జిఏ చీఫ్ కోఆర్డినేటర్,డీ.జీ.ఎం (పర్సనల్) సి.హెచ్. అశోక్, డబ్ల్యూ పి ఎస్ జి ఏ సమన్వయకర్త సీని యర్ పర్సనల్ ఆఫీసర్ కార్తీక్, ఏరియా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివ, జనరల్ కెప్టెన్ శాఖ శ్రీనివాస్, ఇతర అధికారులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం



మంచిర్యాల (తెలంగాణ వాణి) రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ స్థాయికి విస్తరించగా సోమవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో(ఆర్డిఓ) డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన అధికారి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించి, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హాజరై, ప్రజావాణి కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని సూచించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రారంభించిన ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో ప్రజా భవన్ లో ప్రతి మంగళ, శుక్రవారాల్లో నిర్వహిస్తుండగా, జిల్లా స్థాయి ప్రజావాణిని ప్రతి సోమవారం సమీకృత జిల్లా కలెక్టర్ భవనంలో నిర్వహించడం జరుగుతుందని, ఇప్పటి నుండి రెవెన్యూ డివిజన్ స్థాయి ప్రజావాణిని ప్రతి సోమవారం సబ్ కలెక్టర్/రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని, దీనికి సబ్ కలెక్టర్/ఆర్డిఓ నోడల్ అధికారులుగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ నాయబ్ తహశీల్దార్ గడియారం శ్రీహరి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రసాద్, మంచిర్యాల మండల తహశీల్దార్ రహతుల్లా హుస్సేన్, డిఎల్పిఓ ధర్మారాణి, సంపత్, వివిధ శాఖల అధికారులు ప్రదీప్, శ్రావణ్ కుమార్, కిషోర్, ప్రశాంతి, చందులాల్ లు పాల్గొన్నారు.

# నకిలీ నోట్లను చలామణి చేస్తున్న ఎనిమిది వ్యక్తులు అరెస్ట్



హన్మకొండ (తెలంగాణ వాణి ప్రతినిది) నకిలీ నోట్లను తయారుచేసి (ప్రింట్ తీసి) మార్కెట్లో చలామణి చేస్తున్న ముగ్గురు వ్యక్తులను, తెలంగాణలో తక్కువ డబ్బులకు,ఎక్కువ డబ్బుల ను 1:3లో తయారుచేసి ఇస్తామని చెప్పి కోరిన వారికి రూపాయలు 500 నోట్ల పరిమాణంలో నల్ల కాగితలను ఇస్తూ మోసగిస్తున్న ఐదుగురు వ్యక్తులను వరంగల్ టాస్క్‌ఫోర్స్, నర్సంపేట పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేశారు. అరెస్టు చేసిన నింది తుల నుండి నకిలీ నోట్లను, అసలు 1,48,000 రూపాయ లను, సుమారు 28 లక్షల విలువగల ల్యాప్ టాప్ లు,ప్రింటర్స్,13 సెల్‌ఫోన్లు రెండు కార్లులను స్వాధీన పరుచుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన నిందితులు:1) శాగంటి కిరణ్, నివాసం: నర్సంపేట;2) నీరటి శివ,నివాసం: నర్సంపేట 3) నీరటి రంజిత్,నివాసం: నర్సంపేట,4) గుడికందుల రవి, నివాసం: నర్సంపేట; 5) పోరిక రాజ్‌కుమార్ ఏ రాజు, నివాసం:ఘన్ పూర్ (ములుగు),6) తనమాల రాజశేఖర్, నివాసం:వేంసూరు, ఖమ్మం;7) ముదురుకోల యాకంబరం, నివాసం:తాతా నగర్, భువనగిరి;8) చేను సాయికిరణ్,నివాసం: కారకగూడెం (మండలం), కొత్తగూడెం కు చెందినవారిగా పోలీసులు గుర్తించారు. ఈ అరెస్టుకు సంబంధించి ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ వివరాలను వెల్లడి స్తూ,నర్సంపేటకు చెందిన ముగ్గురు వ్యక్తులను అదుపు లోకి తీసుకొని విచారించగ వారు అసలు 100 రూపా యలు నోట్లను ల్యాప్ టాప్ మరియు ప్రింటర్ ద్వారా కలర్ ప్రింట్ తీసి మార్కెట్లో అసలు నోట్లుగా చలామణి చేస్తున్నారని మరియు మిగి లిన ఐదుగురు వ్యక్తులను విచారించగ వారు తెలంగాణ రాష్ట్రంలో తక్కువ డబ్బుల కు,ఎక్కువ డబ్బులను 1:3 లో తయారుచేసి ఇస్తామని చెప్పి వారు బాధితులను నమ్మించడానికి,అసలైన 500 రూపాయల కరెన్సీ నోట్లను అయోడిన్ టింక్చర్ ద్రావణం లో ముంచడం ద్వారా వాటిని నల్లగా మార్చి,ఆపై 'హైపో' (సోడియం థయోసల్ఫేట్) ద్రావణంలో ముంచగ, రసా యన చర్య ఫలితంగా వాటి అసలు రూపాన్ని తిరిగి వచ్చేలా చేసి,వారి ప్రణాళిక ప్రకారం,వారు నల్లటి రంగు కాగితాలను కట్టలుగా కట్టి, కోరినవారికి ఇచ్చి,వారు పైన చెప్పిన విదంగా చేసినట్లయి తే, అవి అసలు నోట్లలాగా మారుతాయని నమ్మించి, వారి వద్ద నుండి అసలు నోట్లు తీసుకొని పరారు అవుతారు. ఇదే విధంగా వారు గతంలో ఘనపూర్ (ములుగు), మోండా మార్కెట్ (సికింద్రాబాద్), వెంసూర్, కొత్త గూడెం,కె యు సి మరియు సుబేదారీ పరిధిలో మోసం చేయగా వారిపై కేసులు నమోదు చేసి, జైల్ కు పంపడం జరిగింది. ఈ మధ్యకాలంలో వారు తెలంగాణలో చత్రినాక (హైదరాబాద్) మరియు నర్సంపేటలలో మోసం చేసినట్లు తెలిపినారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్‌ఫోర్స్ ఏసిపి మదుసూధన్, నర్సం పేట ఏసిపి రవీందర్ రెడ్డి, టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ బాబులాల్, నర్సంపేట ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎఎఓ సల్మాన్ పాషా, టాస్క్‌ఫోర్స్ మరియు నర్సంపేట సిబ్బం దిని సిపి అభినందించారు.

# బాలవికాస సహకారంతో ఆదర్శవంత గ్రామంగా నిలబడతాం

## గ్రామస్థులు అన్ని విధాలుగా సహకరించాలి

## గాంధీనగర్ బానోత్ నిర్మల వెంకన్న సర్పంచ్



ములుగు (తెలంగాణ వాణి):ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం గాంధీనగర్ గ్రామంలో 88మంది సభ్యుల నాయకులతో ఆదర్శ గ్రామ నిర్మాణంపై గ్రామ సర్పంచ్ బానోతు, నిర్మల వెంకన్న అధ్యక్షతన మినీ గ్రామసభ ఏర్పాటు చేశారు. బాలవికాస గత 40 సంవత్సరాలుగా తెలంగాణలో కాక ఎనిమిది రాష్ట్రాల్లో పలు గ్రామాభివృద్ధి పథకాలు ప్రారంభించి వాటిని కొనసాగిస్తూ లక్షలాది మందికి లబ్దిని చేకూరుస్తుంది గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఒక్కరితో సాధ్యం కాదని గ్రామ పౌరులందరూ గ్రామాలలో మార్పు సాధ్యమవుతుందని సూచించారు గ్రామాలలో స్థిరమైన మార్పు కొరకు నాయకులంతా కలిసి పనిచేయాలని ప్రజలను కలుపుకొని గ్రామాభివృద్ధిని సాధించాలని ఒక్కరుగా చేయలేనిది అందరు కలిసి చేస్తే సాధ్యమవుతుంది గ్రామం ఆదర్శ గ్రామం మారాలంటే నాయకులంతా ఐక్యమత్యంతో పార్టీలకు కులమత వర్గాలకు అతీతంగా కలిసి పనిచేయాలి గ్రామం మనది బాధ్యత మనదే అనే ఉద్దేశంతో ప్రజలలో అవగాహన పెంచుతూ చైతన్యం పెంచవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆదర్శ గ్రామ నిర్మాణ పథకం సీనియర్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ వసంత చెప్పారని గ్రామ సర్పంచ్ బానోతు నిర్మల వెంకన్న అన్నారు. అలాగే బాలవికాస సమస్త మా గ్రామాన్ని దత్తత తీసుకున్నందుకు మాకు సంతోషంగా ఉందని మా గ్రామంలోని ప్రతి వీధిలో నుండి ఈ పథకంలో భాగస్వాములు అయ్యేవిధంగా చూసుకుంటామని తెలిపారు గ్రామపంచాయతీ నుండి పూర్తి సహకారం అందజేస్తామని గ్రామ సభకు ప్రతి కుటుంబం కనీసం ఒక్కరైనా హాజరు కావడానికి ప్రయత్నం చేస్తామని ప్రజలందరినీ కలుపుకొని మార్పు దిశగా అడుగులు వేస్తామని తెలిపారు. అందరం కలిసి ఊరు కోసం పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. బాలవికాస ప్రతినిధులు వసంత,మరియు రాజ్ కుమార్ లకు సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో,ఉపసర్పంచ్ వల్లపు,మహేష్,వార్డు సభ్యులు,మాలోత్ శంకర్,కూరాకుల సురేష్,రామావత్ సంధ్య బిక్షపతి అన్ని పార్టీల నాయకులు,గ్రామ కార్యదర్శి,అంగన్వాడి టీచర్లు,ఆశా వర్కర్లు,సంస్థ ప్రతినిధులు కుర్చపెల్లి వినయ్ కుమార్,పి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో యువకుడు మృతి



మందమర్రి టౌన్ (తెలంగాణ వాణి విలేకరి) మందమర్రి పట్టణంలోని శాంతినగర్ గ్యారేజ్ లైన్ కు చెందిన బండవరం ప్రశాంత్ (30) అనే యువకుడు సోమవారం వడదెబ్బతో ఇంట్లోనే మృతి చెందాడు. మృతు డు ప్రశాంత్ మందమర్రి మండలం మామిడిగుడెం అంజనేయ స్వామి ఆల య పూజారిగా కొనసాగు తుండగా ప్రశాంత్ ఆకస్మిక మృతితో చిన్న వయసు లోనే మృతి చెండటం పట్ల బంధువులు, స్థానికులను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇటీవల పెరిగిన ఉష్ణోగ్ర తల కారణంగా ఈ ఘటన జరిగినట్లు భావిస్తున్నారు. మృతుడు ప్రశాంత్ కు భార్య, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. మృతి సమాచా రం అందుకున్న పోలీసు లు ఘటన స్థలానికి చేరు కుని పరిశీలించి, కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.,

# స్విమ్మింగ్ పూల్ ల ఆకస్మిక తనిఖీ



మందమర్రి టౌన్ (తెలంగాణ వాణి విలేకరి) మందమర్రి, రామకృష్ణాపూర్ స్విమ్మిం గ్ పూల్ లను మందమర్రి ఏరియా సింగరేణి డీ.జీ. ఎం పర్సనల్ సిహెచ్. అశోక్. సోమవారం ఆకస్మి కంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన స్విమ్మింగ్ పూల్ వద్ద ఉన్న వసతులను, నీటి శుద్ధీకరణ ప్రక్రియను పర్య వేక్షించారు. అనంతరం స్విమ్మింగ్ కోచ్‌లకు, ఈత నేర్చుకుంటున్న వారికి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు స్విమ్మింగ్ పూల్ వద్ద నిర్దేశించిన మార్గదర్శ కాలను ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఈత నేర్చు కునే సమయంలో ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోచ్‌లు నిరంతరం అప్ర మత్తంగా ఉండాలని, భద్ర తా ప్రమాణాల విషయం లో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. స్విమ్మింగ్ పూల్ పరిసరాల్లో క్రమ శిక్షణను పాటించాలని, శిక్షణ పొందుతున్న వారు కోచ్‌ల సూచనలను తప్పనిసరిగా అనుసరిం చాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కార్తీక్, స్విమ్మింగ్ పూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను పెండింగ్‌లో ఉంచకుడదు.

## అదనపు కలెక్టర్లు రాజేశ్వర్



ఆదిలాబాద్ (తెలంగాణ వాణి ప్రతినిధి) ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా అత్యంత ప్రాధాన్యతతో నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, ఆర్.ఎస్. చిత్రు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వారు పాల్గొని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఆశతో కార్యాలయానికి వస్తారని, వారి అర్జీలపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని స్పష్టం చేశారు. ప్రతి దరఖాస్తును సునిశితంగా పరిశీలించి శాఖల వారీగా సమీక్షించి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. బాధ్యతాయుతంగా వ్యవహరించి సమస్యలకు వేగవంతమైన పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, పింఛన్లు, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు, భూమికి సంబంధించిన సమస్యలపైనే అధికంగా వినతులు నమోదయ్యాయని వెల్లడించారు. అందిన అర్జీలను వెంటనే సంబంధిత శాఖలకు పంపించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, ఏవో వర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి...




వేములవాడ రూరల్,మే 04 (తెలంగాణ వాణి ప్రతినిధి) వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం వివరాలను వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే హన్మాజీపేట పరిసరాల్లో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో రామ్ రెడ్డి, దేవయ్య, సతీష్, భూమయ్య మరియు రణదీర్ రెడ్డిలను పోలీసులు పట్టుకున్నారు. నిందితుల వద్ద నుంచి రూ. 7,750 నగదు, నాలుగు సెల్‌ఫోన్లు, పేక ముక్కలను స్వాధీనం చేసుకుని, వారిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట్రాజం మాట్లాడుతూ, మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేకాటతో పాటు గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైనా ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.

# బడికిపోయి సదువుకుంట!, దయున్నోళ్లు సాయం చెయ్యుండ్రి

## దాతలకు దండం పెట్టి సాయం అడుగుతున్న చిలకాని శ్రావణి





పాలకుర్తి: మే 4 (తెలంగాణ వాణి ప్రతినిధి) అందరిలాగే బడికి పోయి సదువుకోవాలని ఉన్నా,నాకు దిక్కులేని పరిస్థితి ఉన్నది. దయున్న వాళ్ళు దయచేసి ఆదుకోవాలని చిలకాని శ్రావణి అనే బాలిక దాతలకు దండం పెట్టి అర్థిస్తున్నది. మునగ కాయలు తెంపడానికి తాను చెట్టెక్కి, ప్రమాదవశాత్తు చెట్టు మీద నుండి జారిపడిన గాయం వల్ల వెన్నుపూస దెబ్బతిని మంచానికి పరిమితమయ్యానని, తన దీన గాధను ఆమె చెప్పుకుంటున్నది. గత సంవత్సరం ఎనిమిదవ తరగతి చదువుతున్నప్పుడు,తాను ప్రమాదం భారిన పడ్డానని, నిరుపేదలైన నా తల్లితండ్రులు ఉన్న అర ఎకరం వ్యవసాయ భూమిని అమ్మి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేయించినప్పటికి, నరాలు చచ్చుపడడం వల్ల సంవత్సరం నుండి నడవలేక మంచానికే పరిమితమైపోయి నరకం అనుభవిస్తున్ననని ఆమె తన దీన స్థితిని తెలియ జేస్తున్నది.ఆపన్న హస్తాల కోసం ఎదురుచూస్తున్న తనకు తగిన సహాయ సహకారాలను అందించవలసిందిగా ఆమె దాతలను వేడుకుంటున్నది. జనగామ జిల్లా పాలకుర్తి:మండలం, వావిలాల: గ్రామానికి చెందిన చిలకాని: ఎల్లయ్య, ఐలమ్మ దంపతులకు తాము ముగ్గురు ఆడపిల్లలం,ఒక సోదరుడు ఉన్నాడని, అందరం చేయడానికి రెక్కలు ఎదగని,తినడానికి పొట్టలు మాత్రమే ఉన్న పసివాళ్ళమని,అమ్మ నా సేవకు పరిమితం కాగా, రెండు రెక్కలతో నాన్న చేస్తున్న కూలీతో చాలీ చాలని బ్రతుకులతో సతమతమైతున్నట్లు ఆమె తమ ఆవేదనను వ్యక్తం చేసింది.తనకు అందరిలాగే పాఠశాలకు వెళ్లి చదువుకోవాని ఉన్నదని,అందరి లాగా నేను కూడా నడవాలని,భవిష్యత్తులో మంచి బతుకు కావాలని నాకు ఉన్నదని మా ప్రతినిధి ప్రశాంత్ తో ఆమె తన ఆశను,ఆవేదనను వ్యక్తం చేసింది.నడవలేని దయనీయస్థితిలో ఉన్న ఆడపిల్లగా,తన బాధను ఎవరికీ,చెప్పుకోలేకపోతున్ననని, హృదయం కలిగిన దాతలు తన వైద్యం,చదువుకు ఆర్థిక సహాయం చేయాలని ప్రాధేయపడింది. శ్రావణితో పాటు, రెక్కలు తప్ప ఆస్తులు లేని నిత్యకూలీలైన ఆమె తల్లి-దండ్రులు ఎల్లయ్య, ఐలమ్మలు కూడా తమ బిడ్డను ఆదుకోవాలని దాతలను (7993917650చిలకాని ఎల్లయ్య) వేడుకుంటున్నరు .

# డిప్యూటీ సీఎం,మంత్రుల పర్యటనకు పటిష్ట భద్రత...



## ఎస్పీ మహేష్ బి.గితే

రాజన్న సిరిసిల్ల (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గంభీరావుపేట మండలంలో నేడు ఉప ముఖ్యమంత్రి మరియు మంత్రుల బృందం పర్యటించనున్న నేపథ్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.ఈ పర్యటనను పురస్కరించుకుని గంభీరావుపేట మండలంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను మరియు ఇతర ఏర్పాట్లను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి.గితే మాట్లాడుతూ మంత్రుల పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు సూచించారు.విధి నిర్వహణలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, పటిష్ట బందోబస్తు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, ఎల్లారెడ్డిపేట సీ.ఐ. వెంకటేష్, స్పెషల్ బ్రాంచ్ సీ.ఐ. రవి, ఆర్ఐలు మధుకర్, రమేష్,ఎస్ఐ అనిల్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా పంచాయతీ అధికారిపై



# చర్యలు తీసుకోండి

## గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ కంటెస్టెడ్ క్యాండీడేట్ మేకల అక్షయ్ కుమార్ ఫిర్యాదు

జగిత్యాల /బుగ్గారం (తెలంగాణ వాణి విలేకరి) జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం మద్దునూరు నుండి మేకల అక్షయ్ కుమార్ మీడియా పత్రిక ప్రకటన విడుదల చేసి తెలియజేస్తూ, బుగ్గారం మండలం మద్దునూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో 2019 - 2020 ఆర్థిక సంవత్సరం నుండి 2025 -2026 కొత్త పాలకవర్గం ఏర్పాటు అయ్యేంతవరకు కూడ గత పాలకవర్గం స్పెషల్ ఆఫీసర్ పీరియడ్లో గ్రామపంచాయతీ నిధుల వినియోగంలో చట్టాల ఉల్లంఘన నిధుల్లో ఆర్థిక దుర్వినియోగం చేశారని జిల్లా పంచాయతీ అధికారితో సహా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కి అనేకసార్లు దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని, గ్రామపంచాయతీ తనిఖీ చేయలేదని గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టిన పనులను బిల్లుల చెల్లింపు

# ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

## సత్వర పరిష్కారానికి

## ఐటిడిఏ కృషి :పిఓ మంద మకరందు

## సంక్షేమమే లక్ష్యం - ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



ఇంద్రవెల్లి (తెలంగాణ వాణి ) గ్రామస్థుల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని, వాటిని నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఇంద్రవెల్లి మండలంలోని హీరాపూర్ గ్రామంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు, ఐటిడిఏ పిఓ మంద మకరందులతో కలిసి ఆయన 'ప్రజావాణి' గ్రామ సభ, 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా గ్రామంలోని కలెక్టర్, పిఓ, ఎమ్మెల్యే కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి, ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెవెన్యూ సంబంధిత భూ సమస్యలను 10 నుంచి 15 రోజుల్లోగా పరిష్కరిస్తామని, ఏడు ఆవాస ప్రాంతాలకు రూ. 25 లక్షలతో త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, అటవీ హక్కు పత్రాలు, రెవెన్యూ పట్టాల సర్వే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.

వ్యవసాయ వారోత్సవాల్లో భాగంగా రైతులు తమ పొలాల్లో మట్టి పరీక్షలు చేయించుకోవాలని, రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువులను ప్రోత్సహించాలని సూచించారు. ముఖ్యంగా పత్తి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దే తీసుకోవాలని, నకిలీ విత్తనాల పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ప్రజావాణి కార్యక్రమాన్ని కేవలం జిల్లా కేంద్రానికే పరిమితం చేయకుండా, డివిజన్, మండల స్థాయిల్లోనూ నిర్వహిస్తున్నట్లు వివరించారు. ప్రతి దరఖాస్తును 30 రోజుల్లోగా పరిష్కరించి, బాధితులకు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడుతూ, నియోజకవర్గ రహదారుల కోసం రూ. 36 కోట్లు కేటాయించగా, అందులో హీరాపూర్ రోడ్డు పనులకే రూ. 12 కోట్లు వ్యయంతో చేపట్టనున్నట్లు తెలిపారు. ముత్నూర్, ఇంద్రవెల్లి ప్రాంతాల్లో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, హీరాపూర్‌ను పైలట్ ప్రాజెక్ట్ కింద పూర్తిస్థాయి సోలార్ గ్రామంగా మార్చేందుకు ముఖ్యమంత్రి గారు సుముఖంగా ఉన్నారని వెల్లడించారు. గిరిజన విద్యార్థుల పర్యవేక్షణకు వాట్సాప్ మానిటరింగ్ వ్యవస్థను తెచ్చామన్నారు.ఐటిడిఏ పీఓ మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యలను 'గ్రీవెన్స్' రూపంలో నమోదు చేసుకొని రసీదు తీసుకోవాలని సూచించారు. 21 విభాగాలను సమన్వయం చేస్తూ సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం పలువురు రైతులకు పలువురికి భూసార పరీక్షవిశ్లేషణ ధృవీకరణ పత్రాలను అందజేసి, విద్యుత్ జాగ్రత్తలకు సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్, పిఓ, ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో వసంతరావు, ఏపీవో పీవీటీజీ ఆత్రం భాస్కర్, డీడీ అంబాజీ, ఈఈ తానాజీ, జీసీసీ డీఎం సందీప్, స్థానిక సర్పంచి తొడసం లక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్, వివిధ శాఖల జిల్లా, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నేలల సంరక్షణతోనే సుస్థిర వ్యవసాయం...

## కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) సాగులో నేలల సంరక్షణ, ఎరువుల సరైన వినియోగంపై రైతులు ప్రత్యేక అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం తంగళ్లపల్లి మండలం తాడూరు గ్రామంలోని రైతు వేదికలో వ్యవసాయ, ఉద్యానవన, సహకార శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన 'రైతు వారోత్సవాల' అవగాహన సదస్సుకు కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ నేల స్వభావాన్ని బట్టి పోషకాల లభ్యత మారుతూ ఉంటుందని,అందుకే ప్రతి రైతు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని కోరారు. శాస్త్రవేత్తల సూచనల మేరకు మాత్రమే ఎరువులు, పురుగు మందులు వాడాలని, విచక్షణారహితంగా రసాయనాలు ఉపయోగిస్తే నేల నిస్సారమవ్వడమే కాకుండా పండించిన ఉత్పత్తుల వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు.?రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా జూన్ 12 వరకు జిల్లాలో వివిధ సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇప్పటికే పారిశుధ్య పనులు, వైద్య పరీక్షలు,'అరైవ్ - అలైవ్' ద్వారా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన వంటి పనులు పూర్తి చేశామని అన్నారు. చిన్న పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆరేళ్లలోపు పిల్లలందరూ అంగన్‌వాడీల్లో నమోదు కావాలని పిలుపునిచ్చారు.లోప పోషణ ఉన్న పిల్లలకు ప్రభుత్వం ప్రత్యేక పోషకాహారం మరియు వైద్య సేవలు అందిస్తుందని అన్నారు.?రైతులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు సన్న వడ్లు మరియు ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లు సాగు చేసే రైతులకు ప్రత్యేక బోనస్ అందిస్తోందని, ఇందుకు కావాల్సిన విత్తనాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. అలాగే అధిక దిగుబడినిచ్చే ఆయిల్ పామ్ సాగు కోసం ప్రభుత్వం మొక్కలు, డ్రిప్ ఇరిగేషన్ వంటి వాటిపై సబ్సిడీలు కల్పిస్తోందని, సిద్దిపేట జిల్లా నర్మెట్టలో ఇటీవల ముఖ్యమంత్రి ప్రారంభించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ రైతులకు మరింత తోడ్పాటును ఇస్తుందని అన్నారు.ఈ సందర్భంగా పలువురు ఆదర్శ రైతులను కలెక్టర్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింగం, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన అధికారి శరత్, డీపీఓ షర్ఫుద్దీన్ మరియు వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

# ప్రతి విభాగం సమన్వయంతో పని చేయాలి

## -కార్మికుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ సాంకేతిక వినియోగాన్ని పెంచాలి

## సింగరేణి డైరెక్టర్ పి అండ్ పి వెంకటేశ్వర్లు



కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి) ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి డైరెక్టర్ (పిఅండ్ పీ) సమక్షంలో కొత్తగూడెం ఏరియాలో సమీక్ష సమావేశం సోమవారం జరిగింది.ఈ సమావేశంలో వివిధ ప్రాజెక్టుల పురోగతి, ఉత్పత్తి లక్ష్యాలు, భద్రతా ప్రమాణాలు భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, నాణ్యత ప్రమాణాలను పాటించడం, భద్రతా నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. డైరెక్టర్ (పిఅండ్ పీ) కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రతి విభాగం సమన్వయంతో పని చేస్తే సంస్థ లక్ష్యాలను సమయానికి సాధించవచ్చని పేర్కొన్నారు. కార్మికుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, ఆధునిక సాంకేతికత వినియోగాన్ని పెంచాలని సూచించారు.ఏరియా జీఎం శాలెం రాజు ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిగతులను వివరించి, ఎదురవుతున్న సమస్యలపై చర్చించారు. సంబంధిత అధికారులకు పనులను వేగవంతం చేయాలని, సమయపాలన పాటించాలని సూచించారు. అదేవిధంగా, పర్యావరణ పరిరక్షణ చర్యలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం శాలెం రాజు , ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి. నరసింహా రావు,ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ముక్కిపాటి వెంకటేశ్వర్లు , పీవీకే ఏజెంట్ శ్రీ రామ్ భరోస్ మెహతో , ఏరియా ఇంజనీర్ కె. సూర్యనారాయణ రాజు, ఏజీఎం (సివిల్) రామకృష్ణ గారు మరియు ఇతర విభాగాల అదికారులు పాల్గొన్నారు.

# రైతు వారోత్సవాలలో భాగంగా

## వానాకాలం సాగుకు రైతులకు అవగాహన.




హుస్నాబాద్ (తెలంగాణ వాణి ఆర్ సి) అక్కన్నపేట మండలం రామవరం గ్రామంలోని రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలత ఆధ్వర్యంలో రైతు వారోత్సవాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైతు ఆత్మ కమిటీ చైర్మన్ జంగపల్లి ఐలయ్య, వివిధ గ్రామాల సర్పంచులు హాజరయ్యారు. వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నాల,సిద్ధిపేట జిల్లా వ్యవసాయ శాఖల సహకారంతో రాబోయే వానాకాలం సాగుకు రైతులను సిద్ధం చేయడం, ఆధునిక, మెరుగైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించడం లక్ష్యంగా "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్త ఎ. సరిత మాట్లాడుతూ వరి సాగుకు అనుకూలమైన సన్న రకాలైన కె ఎన్ ఎం -1638, బి పి టి-5204, డబ్ల్యూ జి ఎల్ -44 గురించి వివరించారు. పంటలలో యూరియా వినియోగం, అవసరానికి అనుగుణంగా రసాయనాల వాడకం, నేల సంరక్షణ, పచ్చిరొట్ట ఎరువుల వినియోగం, సేంద్రియ వ్యవసాయం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం జీటీఏ ఎస్. సురేందర్ మాట్లాడుతూ విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంటలలో నీటి ఆదాపద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల సాగు వంటి అంశాలపై వివరించారు. వ్యవసాయ సహాయ సంచాలకులు ఎ. వీణా రెడ్డి మట్టి నమూనాలను సేకరించే విధానం, మట్టి పరీక్షల ప్రయోజనాలను తెలియ జేశారు. మండల వ్యవసాయ అధికారి తస్లీమా సుల్తానా మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటించడం ద్వారా పెట్టుబడి ఖర్చులను తగ్గించి అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో రామవరం గ్రామ సర్పంచ్ శ్రీశైలం, ఇతర గ్రామాల సర్పంచులు వెంకటేష్, జాన్, శ్రీనివాస్, లక్ష్మిసోమ, సునీతరాజు, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

# డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి...

## - కలెక్టర్ గరిమ అగ్రవాల్ - ప్రజావాణికి 220 దరఖాస్తుల రాక

## - ప్రజావాణి అర్జీల పరిష్కారంపై దృష్టి సారించాలి



రాజన్న సిరిసిల్ల (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) ప్రజావాణి అర్జీలపై అధికారులు దృష్టి సారించి, పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 220 దరఖాస్తుల రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

### డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి :

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నేటి నుండి డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లాలోని సిరిసిల్ల,వేములవాడ ఆర్డీఓ కార్యాలయాల్లో ప్రతి సోమవారం ఆర్డీఓలు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి, ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ప్రతి సోమవారం నిర్వహించే డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ కు

## తాటి ముంజలను అందజేసిన గీత కార్మికులు



హుస్నాబాద్ (తెలంగాణ వాణి ఆర్ సి) ప్రకృతి ప్రసాదం తాటి ముంజలను మంత్రి పొన్నం ప్రభాకర్ కు హుస్నాబాద్ గీత కార్మికులు అందచేసారు. తాటి ముంజలు తిని సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ప్రతి ఒక్కరు తాటి మంజుల తినాలని ఆరోగ్యానికి మంచిదని అన్నారు. వారు మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రకృతి ప్రసాదం అయిన తాటి ముంజలు ఆరోగ్యానికి మంచిదని, గీతా కార్మికులు గ్రామీణ ప్రాంతాల్లో తాటి ముంజలు ఆర్థిక వెసులుబాటు కలిగిస్తుందని, ప్రతి ఒక్కరు ప్రకృతి ప్రసాదమైన ఈ తాటి ముంజలు తిని ఆస్వాదించాలనీ తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం తరుపున తాటి ముంజలు మార్కెటింగ్ కి సదుపాయాలు కల్పిస్తామన్నారు. తాటి ముంజలు ప్రకృతి నుండి తాటి చెట్ల నుండి వస్తాయి ఇతర పండ్ల మాదిరి నిషా మత్తు ఉండదని దీనిని అందరూ తిని ఆస్వాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మండల వివిధ గ్రామాల గీత కార్మికులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ డా.బంగారి స్వామిని అభినందించిన కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



కరీంనగర్ (తెలంగాణ వాణి) హైదరాబాద్ మినహా తెలంగాణ మొత్తంలో మోకాలు కీలు మార్పిడికి రోబోటిక్ చికిత్సా విధానాన్ని మన జిల్లా కేంద్రమైన కరీంనగర్ కి తీసుకురావడంతో రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రొఫెసర్ డా.బంగారి స్వామి మరియు మేనేజింగ్ డైరెక్టర్ డా.బంగారి రజని ప్రియదర్శిని లను ప్రత్యేకంగా అభినందించారు. నిన్న దోపిడి దొంగల కాల్పుల్లో గాయపడ్డ వ్యక్తిని పరామర్శించడానికి రెనే హాస్పిటల్ కి రావడం జరిగింది. దీనిలో భాగంగా ఈ మధ్య కాలంలో నూతనంగా ఏర్పాటు చేసిన రోబోటిక్ వైద్య విభాగాన్ని సందర్శించి దాని పని చేసే విధానాన్ని గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఎక్కువ ఖర్చుతో కూడుకు న్నప్పటికీ ఇంత మంచి వైద్య పరికరాలను తీసుకురావడం అనేది సాహసోపేతమైన నిర్ణయమని దీనిని ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ చైర్మన్ సునీల్ రావు, కార్పొరేటర్లు ప్రవీణ్ రావు, సోమిడి వేణు, బీజేపీ నాయకులు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మూఢనమ్మకాలను నమ్మకండి.. భూత వైద్యుల చేత మోసపోకండి

## డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు)



జమ్మికుంట (తెలంగాణ వాణి) జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి నుండి శ్రీరాముల పల్లి, మడిపల్లి కి వెళ్లే మూడు దారులలో ఆదివారం అర్ధరాత్రి భూత వైద్యులచే స్టార్ ఆకారంలో ముగ్గు పోసి పసుపు కుంకుమ, నిమ్మకాయలు, న్యూస్ పేపర్ తో మనిషి ఆకారంలో తయారు చేసిన బొమ్మ. ఒక రూపాయి బిళ్ళ, ముగ్గు పోసి పూజలు నిర్వహించినట్లు ఆనవాళ్లు కనిపించడంతో ఆ ప్రాంతంలో నుండి వెళ్లే ప్రజలు భయ భ్రాంతులకు గురై ఘటన స్థలం చూసి భయంతో ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉందని స్థానికుల సమాచారం అందుకున్న డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ ప్రజలు అశాస్త్రీయమైన పద్ధతులను అవలంబిస్తూ ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలు, అనారోగ్య సమస్యలకు గురైన పేద, మధ్య తరగతి వారు భూత వైద్యులను ఆశ్రయించి వారికి వేలాది రూపాయల డబ్బులు చెల్లించి ఇలాంటి చేతబడులు కూడళ్ల వద్ద దింపి పోయడాలు చేయడం అజ్ఞానమని అన్నారు.ఆర్థిక పరిస్థితులు బాగు లేకుంటే కష్టించి పని చేస్తే డబ్బులు వస్తాయని, అనారోగ్యానికి గురైతే శాస్త్రీ య పద్ధతులలో హాస్పిటల్స్ కెళ్ళి డాక్టర్లకు చూపించుకొని మెరుగైన వైద్యం చేయించు కోవాలని సూచించారు. ఇలాంటి అశాస్త్రీయమైన మూఢనమ్మకాలకు ప్రజలు భయపడకూడదని నిర్భయంగా బ్రతికే విధంగా జీవన విధానాన్ని అలవర్చుకోవాలని అన్నారు.అనంతరం పేపర్ తో తయారు చేసిన బొమ్మను కాల్చి,కట్ చేసిన నిమ్మకా యలను అక్కడినుండి తీసివేసి,ముగ్గు,పసుపు కుంకుమ చల్లిన ఆనవాళ్లను నీటితో శుభ్రం చేశారు.

# జొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



నిర్మల్, మే:04(తెలంగాణ వాణి ప్రతినిధి) నిర్మల్, సారంగాపూర్ మార్కెట్ యార్డుల్లో జొన్న కొనుగోలు కేంద్రాలను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు ప్రారంభించారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ తో పాటు సారంగాపూర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్లో జొన్న కొనుగోలు కేంద్రాలను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు ప్రారంభించారు. కనీస మద్దతు ధర క్వింటాల్ కి రూ. 3699/- ఉందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ పంటలను అమ్మకానికి వేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులని అన్ని విధాల ఇబ్బందులకు గురిచేస్తుందని పేర్కొన్నారు. అకాల వర్షాలు, ఈదురు గాలులతో ఒక వైపు చేతికొచ్చిన పంట నష్టం వాటిల్లితే, కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యం చేసి, ఈ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. పంట నాణ్యతను పక్కనపెట్టి అన్ని రకాల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు,రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిపిసి కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

## పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



కరీంనగర్ (తెలంగాణ వాణి ప్రతినిది) పిపిసి కేంద్రా ల్లో ధాన్యం కొనుగోళ్లు వేగ వంతం చేయాలని సివిల్ సప్లైస్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సివిల్ సప్లైస్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వ ర్యంలో సోమవారం హైదరా బాద్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో మంత్రులు వాకాటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొనగా , కరీంనగర్ కలెక్టరే ట్ నుండి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా వీడియో కాన్ఫరెన్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ పిపిసి కేంద్రాల కు మొత్తం 21.34 లక్షల మెట్రిక్ టన్నుల వరి చేరగా ఇప్పటి వరకు 13.32 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొను గోలు చేసినట్లు తెలిపారు. వరిని తక్షణమే కొనుగోలు చేయాలని,హమాలి,రవాణా ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకో వాలని ఆదేశించారు.అకస్మా త్తుగా కురిసిన వర్షాల వల్ల తడిసిన వరిని వెంటనే కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. రైతులకు వాతావరణ హెచ్చరి కలను నిరంతరం అందించా లని,జిల్లా స్థాయిలో తగినంత టార్పలిన్లు సిద్ధంగా ఉంచాల ని తెలిపారు.అన్ని పిపిసి కేంద్రాల్లో తాగునీరు,ఓఆర్ ఎస్ ప్యాకెట్లు,నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు ఉద యం,సాయంత్రం వేళల్లో కొనుగోళ్లు వేగవంతం చేయా లని సూచించారు.మెరుపు, వానల సమయంలో రైతులు కరెంట్ స్తంభాలు,పెద్ద చెట్లకు దూరంగా ఉండాలని హెచ్చ రించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంత రం జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సమావేశం ఏర్పాటు చేశారు జిల్లాలో ఐకెపి,పిఎసిఎస్ ల ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచిం చారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయిం చిన రైస్ మిల్లుకు తరలించా లని సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లుకు ధాన్యాన్ని తరలించ డంలో రవాణా సమస్య తలెత్తకుండా చూసుకోవాలని అన్నారు.ధాన్యం విక్రయించిన రైతుల వివరాలను ఆలస్యం చేయకుండా వెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. సీఎంఆర్ పెండింగ్ లో ఉండ కుండా చర్యలు చేపట్టాలన్నా రు.అకాల వర్షాలు ఉన్న నేపథ్యంలో వాతావరణ సమాచారాన్ని ఎప్పటిక ప్పుడు రైతులకు ఆయా కొనుగోలు కేంద్రాల ద్వారా తెలియజేయాలన్నారు. రైతులు,హమాలీలు, కొనుగోలు కేంద్రం నిర్వాహ కులు సురక్షితంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాల న్నారు.అకాల వర్షాలు పడితే ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవా లన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు సంబంధిత తహసిల్దార్లు, జిపిఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఏపీఎం లు, ప్రత్యేకఅధికారులు పర్యవేక్షించాలని తెలియ జేశారు.రైస్ మిల్లుల వద్ద ధాన్యం అన్లో డింగ్ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మహేశ్వర్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి నర్సింగారావు,డిఎం సివిల్ సప్లై రజనీకాంత్,డి ఆర్ డి ఓ శ్రీధర్,డి సి ఓ రామానుజా చారి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నగల దోపిడీతో సవాల్ విసిరిన దుండగులు



కరీంనగర్లో నిన్న (ఆదివారం 3 మే)న జరిగిన నగల దుకాణం దోపిడి పోలీసులకు పెద్ద సవాలునే విసిరిందని చెప్ప వచ్చు. కరీంనగరంలోని నడిబొడ్డున జిల్లా కోర్టు కాంప్లెక్స్ ను ఆనుకొని, స్వయంగా కేంద్ర సహాయ మంత్రి ఆఫీసు/నివాసాలకు కూత వేటు దూరంలోనే రద్దీ ప్రాంతంలో,పొద్దున సమ యంలోనే దాడి చేసి కిలో బంగారు నగలను దోచుకెళ్ల డం చాలా పెద్ద సంఘటన.ఈ మొత్తం దోపిడి వ్యవహారంలో నిందితులు అనుసరించిన తీరు పోలీసులకు,ప్రజలకు దిగ్భ్రాంతి కలిగించింది. ముఖాల ను ఏమాత్రం దాచుకోకుండా, చీకటి లేని సమయంలో, సుమారు అయిదు తుపాకులతో దోపిడీకి రావడం, పారిపో యేందుకు ద్విచక్ర వాహనాన్ని వినియోగించడం లాంటివి తప్పకుండా పోలీసు వ్యవస్థ కు సవాల్ విసిరినట్లుగానే భావించాలి.అయితే ఈ దోపిడిలో ఎత్తుకుపోయిన కిలో బంగారం కంటే ప్రము ఖంగా వాళ్ళు వాడిన తుపా కులు, వారి దోపిడి పంథా మీదనే పోలీసు శాఖ తీవ్రంగా పరిగణిస్తోంది. మిట్ట మధ్యా హ్నం జనసందోహం విరివిగా ఉన్న సమయంలో ఈ దోపిడీకి తెగబడటం నిర్దాక్షణ్యంగా కాల్పులు జరుపడం వంటి వివరాలను గతంలో జరిగిన పలు దోపిడీలతో పోల్చి చూస్తూ వాటి ఆధారంగా కేసును చేధించేందుకు పోలీసు శాఖ తీవ్ర ప్రయత్నం చేస్తోంది. సాధారణంగా ఇలాంటి దోపిడీలు జనం లేని శివారు ప్రాంతాల్లో ఉన్న బంగారు దుకాణాలు/ఇళ్ళ పై జరుగు తుండేవి, నిష్ణాతులైన పోలీసు బృందాలు వాటిని త్వరత గతిన చేధించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కానీ (ఆదివారం మే 3) దోపిడి వాటికి భిన్నంగా ఉండి పోలీసు శాఖను చాలెంజ్ చేస్తోంది.ఘటనా స్థలంలో బులెట్ షెల్స్, ఒక మాగజీన్ లభించడంతో పాటు సి.సి టివి కెమెరాల్లో ఐదు (5) తుపాకులు కన్పించడం చూసాక పోలీసు కమీషనర్/డిఐజి లు కేసును ప్రతిష్టాత్మ కంగా తీసుకున్నట్లు తెలు స్తోంది.ఇప్పటికే ఇలాంటి దోపిడీలను సమర్ధవంతంగా చేధిఇంచిన గత అనుభవం గలిగిన పోలీసు అధికారుల బృందాలను నగరంలో,నగ రం చుట్టు పక్కన పరిసరాల్లో మోహరించినట్లు సమాచారం. అయితే ఈ కేసులో నగల షాపు యాజమాన్యమే ఒక వేళ బీమా క్లెయిము కొరకు ఇలాంటి దారుణానికి పాల్ప డిందా అనే కోణంలో సైతం పోలీసులు దర్యాప్తు కొనసాగి స్తున్నట్లు తెలిసింది.

-రాజు జక్కుల
స్వతంత్ర పాత్రికేయుడు

# ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి:కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్ (తెలంగాణ వాణి) ప్రజా వాణిలో వచ్చిన దరఖాస్తు లకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీ లించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడి టోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 99 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ డివిజన్లో పరిధిలో ఆర్డీవోల ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. కరీంనగర్ రెవెన్యూ డివిజన్ కు 75 దరఖాస్తులు, హుజురా బాద్ రెవిన్యూ డివిజన్ కు 14 దరఖాస్తులు వచ్చాయి. కలెక్టర్, రెవిన్యూ డివిజన్లలో వచ్చిన మొత్తం దరఖాస్తులు 188. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే,ఆర్డీవో మహేశ్వర్,జెడ్పి సీఈవో శ్రీనివాస్,ఏవో సుధాకర్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సినిమా షూటింగ్ కు పూజా కార్యక్రమం



తిమ్మాపూర్ (తెలంగాణ వాణి) కరీంనగర్ జిల్లాకు చెందిన యువ దర్శకుడు కార్తీక్ రాజు దర్శకత్వం లో తెరకెక్కిస్తున్న గెట్ టు గెదర్ చిత్రం యూనిట్ సోమవారం పూజకార్యక్రమం నిర్వహించింది. తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన ఈ ప్రత్యేక పూజా కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ కార్యక్ర మంలో సినిమా హీరోహీరో యిన్లతోపాటు శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్ద సాని రమేశ్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రసాద్ రాజు, తిమ్మాపూర్, మహాత్మా నగర్ గ్రామాల సర్పంచులు గంకిడి లక్ష్మారెడ్డి, పొన్నాల సంపత్, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్,మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, నాయకులు శ్రీగిరి రంగారావు ,చింతల లక్ష్మారెడ్డి, ధ్యావ శ్రీనివాస్ రెడ్డి, నోముల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సొంతింటి కల సహకారం నీడ కల్పిస్తున్న “ఇందిరమ్మ” గృహాలు

## కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి.

## కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్



కోరుట్ల (తెలంగాణ వాణి) అర్హులందరికీ సొంతిం టి కల నెరవేర్చాలనే సంకల్పం తో “ఇందిరమ్మ”గృహాలు నీడ కల్పిస్తున్నాయి అని కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి,కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ అన్నారు.కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇల్లు లేని పేదలకు సొంత ఇంటి నిర్మాణాలు చేపట్టాలనే సంకల్పంతో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు దాసరి శాంతా రాజం దంపతులు ఇందిరమ్మ ఇంటి నిర్మాణంచేసుకొని సోమవా రం నూతన గృహప్రవేశ వేడుకలు చేపట్టగా వేడుకల కు కోరుట్ల మార్కెట్ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి,కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ హాజరై నూతన వస్త్రాలను అందించారు.ఈ సందర్భంగా కోరుట్ల మార్కెట్ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి,కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తుందని,ఇందులో భాగంగా ఇల్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ పత్రాలు అందించా మన్నారు.ప్రొసిడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు ఇంటి నిర్మాణాలు చేసుకోవాలని, ఇంటి నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బు జమవుతాయని తెలిపారు. ప్రొసీడింగ్ పత్రం తీసుకొని ఇందిరమ్మ ఇంటి నిర్మాణం త్వరగా చేపట్టుకోవాలని సూచించారు.ఇంకా ఎవరైనా ఇల్లు రాని అర్హులు ఉంటే త్వరలోనే వారందరికీ కూడా అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, నాయకులు చేపూరి కృష్ణారెడ్డి, అశోక్, దారిశెట్టి గణేష్, పడాల లచ్చన్న, మామిడి మహేష్, ఇందిరమ్మ ఇంటి యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# లింగ ప్రతిష్ట మహోత్సవానికి రండి

## ఎమ్మెల్యే ను ప్రత్యేకంగా ఆహ్వానించిన కమిటీ సభ్యులు



ఎల్లారెడ్డి (తెలంగాణ వాణి ప్రతినిధి) ఆత్మకూర్ లో జరిగే శ్రీ శ్రీ శ్రీ ఆత్మ లింగేశ్వర స్వామి దివ్య ప్రతిష్ట మహోత్సవం (శివాలయం) కార్యక్రమంకు హాజరు కావాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ ను ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. . ఆత్మకూర్ మాజీ సర్పంచ్ గడ్డం బాల్ రెడ్డి. గ్రామ అధ్యక్షులు యుగేందర్ రెడ్డి. మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్. ఏ ఎంసీ చైర్ పర్సన్ రజిత వెంకట్ రాంరెడ్డి. శ్రీరామ్ గౌడ్. ఎసి రెడ్డి. రమేష్. ఏ ఎంసీ డైరెక్టర్ లు. గ్రామ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజాపాలన .....ప్రగతి ప్రణాళిక

**కుత్బుల్లాపూర్** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం సందర్భంగా, కొంపల్లి లోని కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్‌లో సీఈఓ కాంతమ్మ అధ్యక్షతన నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని ముఖ్యఅతిథులుగా పాల్గొని జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించిన ,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు నేరుగా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని అన్నారు. పేదలు, రైతులు, మహిళలు, యువత, మైనారిటీ వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రత్యేకంగా మైనారిటీ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందని, మైనారిటీ యువతకు ఉచిత స్కూటీలు, మహిళలకు ఉచిత కుట్టుమిషన్లు అందించడం ద్వారా వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ స్వావలంబన దిశగా ప్రభుత్వం ముందుకెళ్తోందని స్పష్టం చేశారు. ఈ పథకాలు మైనారిటీ కుటుంబాల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి ఇప్పటివరకు మైనారిటీ మహిళలకు సుమారు 400 ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కుట్టుమిషన్లు మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, వారి కుటుంబాల ఆర్థిక స్థిరత్వాన్ని మెరుగుపరచడంలో కీలకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.అలాగే ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించడమే ప్రజా పాలన యొక్క ముఖ్య ఉద్దేశమని, ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు అందేలా కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేయాలన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను
# ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**నిర్మల్** ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే స్పందించాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని తెలిపారు.

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్డీఓ కార్యాలయం నిర్మల్, సబ్ కలెక్టర్ కార్యాలయం బైంసాలో డివిజన్ వారీగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మారుమూల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే గణనలో భాగంగా నిర్వహిస్తున్న సెల్ఫ్ ఎన్యుమరేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచించారు. అధికారులు తప్పనిసరిగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు - మన జెండా' కార్యక్రమంలో భాగంగా మండలంలో బిజెపి జెండా ఆవిష్కరణ




**నందవరం** మండలం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన 'మన ఊరు - మన జెండా' కార్యక్రమం ఈ కార్యక్రమంలో బీజేపీ మండల కన్వీనర్ , జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్ ఆధ్వర్యంలో మండలంలో అత్యంత ఉత్సాహంగా జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు అక్కమ్మ తోట రామక్రిష్ణ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు.నందవరం కేంద్రంలో పార్టీ జెండాను జిల్లా నాయకులు ఎగురవేశారు.కార్యకర్తలు భారత్ మాతా కీ జై,నరేంద్ర మోదీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ చేసిన నినాదాలతో గ్రామం హోరెత్తింది. జెండా ఆవిష్కరణ అనంతరం నాయకులు స్థానిక ప్రజలతో మాట్లాడి, గ్రామాల్లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుతున్నాయా లేదా అన్న విషయంపై ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాం. ప్రతి కార్యకర్త కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలి.రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై పోరాటాలను ఉధృతం చేస్తాం.గురజాల గ్రామం నుంచి స్వచ్ఛందంగా బిజెపి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు ఈ కార్యక్రమంలోరాష్ట్ర బిల్డింగ్ కమిటి చైర్మన్ విట్టా రమేశ్ అయ్య బిజెపి రాష్ట్ర నాయకురాలు గీతా మాధురి జిల్లా మహిళా మోర్చ అద్యక్షులు సుజాత కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ఎన్ ఈరన్న,జిల్ల కార్యదర్శి మాలతి ఎమ్మిగనూరు పట్టణ అద్యక్షులు దయసాగర్ ఎమ్మిగనూరు పట్టణ ఉపాధ్యక్షులు గాజుల సురేంద్ర జిల్లా మహిలా మోర్చ ఉపాధ్యక్షులు పద్మవతి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బి ఎల్ నారాయణ ఎమ్మిగనూరు మండల ఉపాధ్యక్షులు కురువ బడేసాబ్ జిల్ల లీగల్ సెల్ ఉపాధ్యక్షులు వడ్డె ఉరుకుంద మరియు భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మారెళ్ళ గ్రామంలో లోపించిన పారిశుద్ధ్య పనులు

**- డంపింగ్ యార్డ్‌ను తలపిస్తున్న రహదారి. - మందు బాబులకు అడ్డాగా మారిన సంపద సృష్టి కేంద్రాలు.**
**- గ్రామ సమస్యలను పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి**

**తుగ్గలి:**తుగ్గలి మండల పరిధిలోని మారెళ్ల గ్రామంలో పారిశుద్ధ్య పనులు లోపించినట్లు గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు. ప్రాథమికోన్నత పాఠశాల ప్రాంగణంలో ఉన్న తారు రోడ్డుకు ఇరువైపులా చెత్తను వేయడంతో రహదారి డంపింగ్ యార్డ్ లా మారిందని పలువురు ప్రజలు తెలియజేస్తున్నారు.ఈ సమస్యను పరిష్కరించాలని గ్రామ సచివాలయం పంచాయతీ కార్యదర్శికు గ్రామ ప్రజలు ఎన్నిసార్లు చెప్పినప్పటికి అదిగో చేస్తాం ఇదిగో చేస్తాం అనడం తప్ప ఏనాడు ఆ పరిసర ప్రాంతాలను శు భ్రపరచలేదని గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి వ్యవహరిస్తున్న తీరుపై గ్రామ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలోని రోడ్డుకు ఇరువైపులా పేరుకు పోయిన చెత్తను జెసిబి ద్వారా ట్రాక్టర్ల సాహాయంతో నైనా తీయించి రోడ్డును పరిశుభ్రంగా చేయించాలని,అదేవిధంగా గ్రామంలోని సచివాలయం సిబ్బంది కూడా సమయానికి సచివాలయానికి రావడం లేదని గ్రామ ప్రజలు తెలియజేశారు. సంపద సృష్టి కేంద్రాలు మందు బాబులకు అడ్డాగా మారిపోయాయి. మారెళ్ల గ్రామంలో మూడు రోడ్ల కూడలిలో త్రాగునీరు ట్యాంకు నుండి వృధాగా వెళుతుందని,ఉదయం 9 గంటల నుండి సాయంకాలం 3 గంటల వరకు త్రాగునీరు వృధా అవుతున్న పట్టించుకునే నాధుడే లేడని గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు. మూడు రోడ్ల కూడలిలో నీరు నిల్వచేరి దోమల పెరిగి ప్రజలకు అంటువ్యాధులు ప్రబలుతున్నాయని గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు.త్రాగునీటి సమస్యను పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లినా కూడా ఆయన వైపు నుండి ఎటువంటి చర్యలు లేవని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి గ్రామ సమస్యలను పరిష్కారం చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.





## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలి

**- ములుగు డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ**
**- జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్.జి**



**ములుగు,మే4** ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో ఫిర్యాదుదారులు అందించిన అర్జీలను సత్వరమే వేగంగా పరిష్కరించాలని,రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్.జి తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సి.హెచ్.మహేందర్.జి,డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటేష్ ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించారు ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 55 దరఖాస్తులు రాగా వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు 12,పెన్షన్ లకు10,ఇతర శాఖలకు సంబంధించినవి 10,డివిజనల్ స్థాయి లో భూ సమస్యలకు సంబంధించి 23దరఖాస్తులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల అర్జీలను నేరుగా అదనపు కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును వ్యక్తిగతంగా పరిశీలించి సంబంధిత శాఖలకు వెంటనే ఎండార్స్మెంట్ చేయడం జరిగిందని తెలిపారు.డివిజన్ స్థాయిలో అందిన భూ సమస్యల దరఖాస్తులను వెంటనే సంబంధిత మండల తాహశీల్దార్ లకు ఆన్లైన్ లో ఫార్వర్డ్ చేయడం జరిగిందని స్పష్టం చేశారు.ప్రజలకు సమయపాలనతో సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని, దరఖాస్తుదారునికి వెంటనే కంప్యూటర్ ఆధారిత రశీదు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలపై దరఖాస్తులు అందించినవారు తమ సమస్య స్థితిగతులను కంప్యూటర్ రసీదు ద్వారా పరిశీలించుకోవచ్చు అని సూచించారు.ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని ప్రాధాన్యంగా తీసుకుని,నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.

## ఇరిగేషన్ శాఖ ఈఈ సతీష్ చంద్ర ఆత్మహత్య



**నల్గొండ** నల్లగొండ జిల్లా ఇరిగేషన్ శాఖలో విషాదం నెలకొంది. ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సతీష్ చంద్ర ఆత్మహత్య చేసుకున్నారు. సాగునీటి కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. ఉదయ సముద్రం ప్రాజెక్టు పరిధిలోని చందనపల్లి ఆ37 కాలువ లో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. సతీష్ చంద్ర మృతిపై అనుమానాలు వున్నాయని కుటుంబ సభ్యుల అరోపణ. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన దేవాలయాల నిర్మాణాలకు
# సంపూర్ణ సహకారం

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**- పటాన్ చెరు లో కన్యకా పరమేశ్వరి దేవాలయం నిర్మాణ పనులకు శంకుస్థాపన**

**పటాన్ చెరు** ప్రజలలో భక్తి భావం పెంపొందించడంలో భాగంగా నియోజకవర్గం వ్యాప్తంగా నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని పంచముఖి హనుమాన్ దేవాలయం ఎదురుగా నూతనంగా నిర్మించ తలపెట్టిన కన్యకా పరమేశ్వరి దేవాలయం నిర్మాణ పనులకు ఆదివారం ఉదయం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పటాన్చెరు నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులతో 220 కి పైగా దేవాలయాలు నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లోనూ మరిన్ని దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు, పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాల కోసం పాత్రికేయులు
# సొసైటీ ఏర్పాటు చేసుకోవాలి

**- అదనపు కలెక్టర్ మహేందర్ జి.**
**- అర్హులైన విలేకరులకు అక్రిడేషన్లు, ఇండ్లు నిర్మించి ఇవ్వాలి**
**- జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ**



**ములుగు** ములుగు జిల్లాలోని పాత్రికేయులు ఇండ్ల స్థలాలను పొందడానికి జిల్లాలో హౌసింగ్ సొసైటీ ఏర్పాటు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జి. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశపు హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ పాత్రికేయులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ జి మాట్లాడుతూ జిల్లాలో హౌసింగ్ సొసైటీ లేని కారణంగానే ఇండ్ల స్థలాలను కేటాయించడం జరుగలేదని, స్థల పరిశీలన చేసి అర్హులకు ఇండ్ల స్థలాలు కేటాయించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జె.జాక్ కన్వీనర్ గుర్రపు శ్రీధర్ మాట్లాడుతూ అర్హులైన విలేకరులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. జిల్లా కేంద్రంలో 2024 సంవత్సరంలో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి మంత్రి సీతక్క శంకుస్థాపన చేయగా నేటి వరకు భవన నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని, ఇప్పటికైనా భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు జినుకల ప్రభాకర్, కో- కన్వీనర్లు పోలోజు రామ్మూర్తి, ఎనగందుల కొమురయ్య, మాట్ల సంపత్, సంగ రంజిత్, చల్లగురుగుల రాజు, లకుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎంఎస్ఆర్‌లో అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ శిక్షణ

**- సమయోచిత నిర్ణయమే ప్రాణ రక్షణకు కీలకం**
**- డీన్ డా.ల్లైడ్ జె అగస్టీన్**

**చిత్తూరు, మే 4:** అత్యవసర వైద్య పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే నైపుణ్యాల పెంపు లక్ష్యంగా అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (ఏఐఎంఎస్ఆర్)లో రెండు రోజుల బేసిక్ లైఫ్ సపోర్ట్ (బీఎల్ఎస్), అడ్వాన్స్‌డ్ కార్డియాక్ లైఫ్ సపోర్ట్ (ఏసీఎల్ఎస్) శిక్షణా కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ప్రమాణాలతో నిర్వహిస్తున్న ఈ వర్క్‌షాప్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ రెండు రోజుల శిక్షణా కార్యక్రమం అపోలో నాలెడ్జ్ సిటీలోని డా. పీసీఆర్‌కేసీ ఆడిటోరియంలో జరుగుతోంది. అపోలో హాస్పిటల్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఏహెచ్ఈఆర్ఎఫ్), అపోలో సిమ్యులేషన్ సెంటర్ (ఏఎస్సీ) సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. ఇందులో పాల్గొంటున్న వైద్య విద్యార్థులకు అత్యవసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన విధానాలపై నిపుణులు సవివరంగా శిక్షణ అందిస్తున్నారు.ఈ కార్యక్రమం ప్రారంభోత్సవంలో ఏఐఎంఎస్ఆర్ డీన్ డాక్టర్ల్లైడ్ జె అగస్టీన్ మాట్లాడుతూ, వైద్య విద్యార్థుల్లో ప్రాణరక్షణ నైపుణ్యాల పెంపుకు ఇటువంటి వర్క్‌షాప్‌లు ఎంతో దోహదపడతాయని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో సమయోచిత నిర్ణయాలు రోగి ప్రాణాలను కాపాడగలవని, బీఎల్ఎస్, ఏసీఎల్ఎస్ శిక్షణ ప్రతి వైద్య విద్యార్థికి అవసరమని చెప్పారు. 'రోగి ప్రాణాపాయ పరిస్థితుల నుంచే నేర్చుకునే విధానం' ద్వారా ప్రాక్టికల్ శిక్షణ పొందిన విద్యార్థుల్లో తక్షణ స్పందన, నిర్ణయ సామర్థ్యాలు మెరుగుపడతాయని ఆయన వివరించారు. సిమ్యులేషన్ ఆధారిత శిక్షణతో అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనే నైపుణ్యం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అకడమిక్స్ అసోసియేట్ డీన్ డాక్టర్ రమ్యా రామకృష్ణన్ మాట్లాడుతూ, ఈ శిక్షణా కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల నుంచి 13 మంది అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ ఇన్‌స్ట్రక్టర్లు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం అపోలో సిమ్యులేషన్ సెంటర్‌కు



చెందిన డాక్టర్ తిలక ముత్తయ్య నాయకత్వంలో జరుగుతోందన్నారు. ఇటువంటి వర్క్‌షాప్‌ల ద్వారా విద్యార్థులు కీలక నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకోవడంతో పాటు, రోగులకు సమయానుకూలంగా సమర్థవంతమైన సేవలు అందించే నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటారని ఆమె పేర్కొన్నారు.ఈ శిక్షణలో భాగంగా పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు ప్రాథమిక జీవన రక్షణ (బీఎల్ఎస్), అడ్వాన్స్ కార్డియాక్ లైఫ్ సపోర్ట్ (ఏసీఎల్ఎస్)పై ప్రాక్టికల్‌తో పాటు థియరీ శిక్షణ అందిస్తున్నారు. గుండెపోటు, శ్వాస ఆగడం వంటి అత్యవసర పరిస్థితులను తక్షణమే గుర్తించి సమయానికి సరైన చికిత్స అందించే విధానాలపై నిపుణుల మార్గదర్శకత్వంలో శిక్షణ ఇస్తున్నారు. ఆధునిక సిమ్యులేషన్ సాంకేతికతతో వాస్తవ పరిస్థితులను అనుకరించి శిక్షణ ఇవ్వడం ఈ కోర్సు ప్రత్యేకతగా నిలుస్తోంది.

# ‘గ్లోరీ’ సిరీస్ రివ్యూ!




మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్ జోనర్లో రూపొందిన వెబ్ సిరీస్ గా ‘గ్లోరీ’ కనిపిస్తుంది. కనిష్క్ వర్మ – కరణ్ అన్షుమాన్ దర్శకత్వం వహించిన ఈ సిరీస్ లో దివ్యేందు శర్మ – పుల్కిత్ సామ్రాట్ ప్రధానమైన పాత్రలను పోషించారు. 7 ఎపిసోడ్స్ గా నిర్మితమైన ఈ సిరీస్ లో ఒక్కో ఎపిసోడ్ నిడివి 45 నిమిషాల నుంచి 60 నిమిషాల వరకూ ఉంది. ఈ నెల 1వ తేదీ నుంచి హిందీతో పాటు ఇతర భాషల్లోను స్ట్రీమింగ్ అవుతోంది. రఘువీర్ సింగ్ ( సువిందర్ విక్కీ) ‘శక్తి గఢ్’లో హర్యానా బాక్సింగ్ క్లబ్ ను నిర్వహిస్తూ ఉంటాడు. అదే సిటీలో విజూ సాంగ్వాన్ (అశుతోష్ రాణా) శక్తి బాక్సింగ్ అకాడమీని నడుపుతుంటాడు. ఈ రెండు ట్రైనింగ్ సెంటర్ల మధ్య గట్టిపోటీ నడుస్తుంటుంది. ఒలింపిక్స్ లో పాల్గొనడం కోసం తన శిక్షణా కేంద్రం నుంచి నిహాల్ ను తయారు చేస్తుంటాడు రఘువీర్ సింగ్. అతని కూతురు ‘గుడియా’, నిహాల్ ను ప్రేమిస్తూ ఉంటుంది. నిహాల్ కారణంగా ఆమె గర్భవతి అవుతుంది. ఊరు వదిలి పారిపోవాలని అనుకున్న ఆ జంటపై కొంతమంది ఆగంతకులు దాడి చేస్తారు. ఆ దాడిలో నిహాల్ చనిపోగా, గుడియా చావుబతుకుల్లో ఉంటుంది. ఈ విషయం తెలియగానే ఆమె సోదరులైన దేవేందర్ సింగ్ (దివ్యేందు శర్మ) రవి వీర్ సింగ్ (పుల్కిత్ సామ్రాట్) తమ ఊరికి తిరిగొస్తారు. తమపై దాడి చేసిన వ్యక్తులు చిత్రమైన మాస్కులు ధరించారని చెప్పిన ‘గుడియా’, హాస్పిటల్లో బెడ్ పైనే హత్య చేయబడుతుంది. ఈ కేసును సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడం కోసం స్పెషల్ పోలీస్ ఆఫీసర్ గా ‘అరవింద్’ రంగంలోకి దిగుతాడు. అరవింద్ – రవివీర్ సింగ్ కలిసి చదువుకోవడం వలన వారి మధ్య మంచి స్నేహం ఉంటుంది. ఈ కారణంగానే అరవింద్ భార్య భారతి (కాశ్మీర పరదేశి) తోను ఆ కుటుంబానికి చనువు ఏర్పడుతుంది. నిహాల్ – గుడియాపై జరిగిన దాడిలో విజూ సాంగ్వాన్ .. సర్పంచ్ డాండా .. కుకీ యాదవ్ ప్రమేయం ఉండొచ్చని అరవింద్ భావిస్తాడు. ఆ వెంటనే అతణ్ణి ఆ కేసు నుంచి తప్పిస్తారు. దాంతో జరిగిన సంఘటనకి కారకులెవరనేది తెలుసుకోవడానికి దేవేందర్ సింగ్ – రవి వీర్ సింగ్ రంగంలోకి దిగుతారు. నిహాల్ పై జరిగిన దాడిలో గుడియా చనిపోయిందని అనుకున్న వాళ్లకి, గుడియా కారణంగానే నిహాల్ చనిపోయాడని తెలుసుకుని షాక్ అవుతారు. జరిగిన సంఘటనకు కారకులు ఎవరు? ఆ అన్వేషణలో వాళ్లకి తెలిసే చేదు నిజాలేమిటి? అరవింద్ భార్య భారతి నేపథ్యం ఏమిటి? అనే మలుపులతో ఈ కథ కొనసాగుతుంది.

ఒక ప్రేమజంటపై జరిగిన దాడితో ఈ కథ మొదలవుతుంది. డబ్బు .. అధికారం .. పలుకుబడి కలిగిన ముగ్గురు వ్యక్తులు ఆ ప్రాంతాన్ని ప్రభావితం చేస్తుంటారు. వాళ్లను పోలీసులు ఏమీ చేయలేని పరిస్థితి. దాంతో తమ చెల్లెలికి జరిగిన అన్యాయానికి కారకులెవరనేది తెలుసుకోవడానికి గుడియా సోదరులు రంగంలోకి దిగడమనేది ఈ కథపై ఆడియన్స్ కి ఆసక్తిని పెంచే మొదటి అంశంగా కనిపిస్తుంది. బాక్సింగ్ లో నిహాల్ ఎదుగుదలను అడ్డుకోలేక అతనిని హత్య చేసి ఉంటారని భావించిన గుడియా సోదరులకి, శత్రువుల అసలు టార్గెట్ తమ చెల్లెలేనని తెలుసుకుని ఉలిక్కిపడతారు. ఆమెను ఎవరు ఎందుకు చంపాల్సి వచ్చిందనే సందేహం, ఆడియన్స్ లో మరింత కుతూహలాన్ని పెంచుతుంది. అక్కడి నుంచి ఈ కథ మరిన్ని మలుపులు తీసుకుంటూ, మరింత ఉత్కంఠభరితంగా మారుతుంది. ఈ కథలో నెమ్మదిగిగా జర్నలిస్ట్ జోయ్ నా .. అరవింద్ భార్య భారతి పాత్రలు నిదానంగా బలపడుతూ వెళుతుంటాయి. చూస్తుండగానే ఆ పాత్రలు కీలకమైనవిగా మారిపోతాయి. ఈ రెండు పాత్రలు కూడా ఆయా సన్నివేశాలకు మరింత బలాన్ని చేకూర్చుతూ వెళతాయి. ప్రధానమైన ప్రతినాయకులు .. వాళ్ల అనుచరులు .. కీలక పాత్రలు ఈ కథను ఎప్పటికప్పుడు నెక్స్ట్ లెవెల్ కి తీసుకుని వెళతాయి. కథ కథనాలు చాలా బలంగా కనిపిస్తాయి. ఈ సిరీస్ కి స్క్రీన్ ప్లే ప్రాణంగా నిలిచిందని చెప్పాలి. ఎప్పటికప్పుడు ఇస్తూ వచ్చిన ట్విస్టులు కథను కదలకుండా ఫాలో అయ్యేలా చేస్తాయి. వేశ్యాగృహం .. జైలు నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు హైలైట్ గా నిలుస్తాయి. అలాగే ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్స్ కూడా చాలా ఇంట్రెస్టింగ్ గా కొనసాగుతాయి. ఆడియన్స్ అంచనాలకు అందనిదిగా క్లైమాక్స్ ఉంటుంది. ప్రధానమైన రెండు పాత్రలు సమాంతరంగా .. సమానమైన ప్రాధాన్యతతో నడుస్తాయి. ఆయా పాత్రలను పోషించిన ఆర్టిస్టులంతా చాలా సహజంగా చేశారు.

కాశ్మీర పరదేశి ఈ సిరీస్ మొత్తానికి ప్రత్యేకమైన ఆకర్షణగా చెప్పుకోవాలి. చాలా అందంగా కనిపిస్తూ .. తన హావభావాలతో కట్టిపడేస్తుంది. నిర్మాణ విలువల విషయంలో రాజీ పడలేదనే విషయం తెలిసిపోతూనే ఉంటుంది. ఫొటోగ్రఫీ .. నేపథ్య సంగీతం .. ఎడిటింగ్ ఈ కథకి పూర్తిస్థాయిలో సపోర్టు చేశాయి. రక్తపాతం ఎక్కువగానే కనిపించే సిరీస్ ఇది. ఈ ఒక్క విషయాన్ని పక్కన పెడితే, పక్కాగా తయారు చేసుకున్న స్క్రిప్ట్ .. ఆర్టిస్టుల ఎంపిక .. స్క్రీన్ ప్లే .. ట్విస్టులు .. క్లైమాక్స్ ఈ సిరీస్ కి మంచి మార్కులు తెచ్చిపెడతాయని చెప్పచ్చు.

## మద్యం అలవాటుపై జాన్వీ వ్యాఖ్యల వక్రీకరణ

### – మీడియా సంస్థలపై నటి టీమ్ ఫైర్!

యువ నటి జాన్వీ కపూర్ ఇటీవల ఒక పాడ్‌క్యాస్ట్ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితం గురించి పంచుకున్న విషయాలను కొన్ని మీడియా సంస్థలు తప్పుగా వక్రీకరించడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం వ్యసనంపై అవగాహన కల్పించే ‘ఆఫ్ ది రాక్స్’, ‘అమహా’ సంస్థలు నిర్వహించిన కార్యక్రమంలో జాన్వీ పాల్గొని, జీవితంలోని ఒడిదుడుకులపై మాట్లాడారు. అయితే, ఆమె మాటలను సందర్భం లేకుండా ప్రచారం చేస్తూ జాన్వీకి మద్యం అలవాటు ఉందనే అర్థం వచ్చేలా కథనాలు రాయడంపై ఆమె వ్యక్తిగత టీమ్ స్పందించింది. ఆయా కథనాలు తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని, జాన్వీ కేవలం అవగాహన కోసమే ఆ కార్యక్రమంలో భాగమయ్యారని సదరు పాడ్‌క్యాస్ట్ సంస్థలు కూడా స్పష్టం చేశాయని టీమ్ వెల్లడించింది. తన అనుభవాల వెనక ఉన్న అసలు ఉద్దేశాన్ని పక్కన పెట్టి అవాస్తవాలను వైరల్ చేయడం బాధాకరమని పేర్కొంది. సదరు పాడ్‌క్యాస్ట్ సంస్థలు విడుదల చేసిన నోట్‌ను జాన్వీ తన సోషల్ మీడియాలో షేర్ చేశారు. “వాస్తవాలు తెలుసుకోండి.. అవాస్తవాలను ప్రచారం చేయకండి” అంటూ ఆమె ఘాటుగా సమాధానమిచ్చారు. ప్రస్తుతం జాన్వీ తెలుగులో ‘పెద్ది’ సినిమాలో నటిస్తూ బిజీగా ఉన్నారు.



## ‘వారణాసి’ షూటింగ్‌కు

# నీటి కష్టాలు..

### – రాజమౌళి ప్లాన్‌కు బ్రేక్ పడిందా!



సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న ‘వారణాసి’ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. భారీ బడ్జెట్‌తో శ్రీ దుర్గా ఆర్ట్స్, షోయింగ్ బిజినెస్ బ్యానర్లపై నిర్మితమవుతున్న ఈ చిత్రం కోసం హైదరాబాద్‌లో ప్రత్యేకంగా భారీ సెట్లు నిర్మించారు. ముఖ్యంగా రాజేంద్రనగర్‌లోని గగన్‌పహాడ్ ప్రాంతంలో వేసిన సెట్స్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.తాజాగా ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. సినిమాలో భాగంగా నీటి అడుగున జరిగే కొన్ని సన్నివేశాలను చిత్రీకరించేందుకు రాజమౌళి ప్లాన్ చేశారట. ఇందుకోసం భారీ స్థాయిలో నీరు అవసరమవుతుందని, దాదాపు 10 వేల లీటర్ల సామర్థ్యం గల 150 ట్యాంకర్ల నీటిని సరఫరా చేయాలని నిర్మాణ సంస్థ హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డును సంప్రదించినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఎండలు తీవ్రంగా ఉండటం, నగరంలో నీటి డిమాండ్ అధికంగా ఉండటంతో ఈ అభ్యర్థనను వాటర్ బోర్డ్ తిరస్కరించిందని వార్తలు వినిపిస్తున్నాయి. సరఫరా చేసే నీటిని శుద్ధి చేసి వినియోగించుకోవాలని, ట్యాంకర్ ఛార్జీలను నిర్మాతలే భరిస్తారని లేఖలో పేర్కొన్నప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో అంతటి నీటిని అందించడం సాధ్యం కాదని అధికారులు తెలిపినట్లు సమాచారం. అయితే ఈ విషయంపై అధికారిక ధృవీకరణ ఇంకా వెలువడలేదు. ఇక మరోవైపు మహేష్ బాబు ఇటీవల జర్మనీకి వెళ్లి బ్లాక్ ఫారెస్ట్‌లో ట్రెక్కింగ్, ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నారు. త్వరలోనే తదుపరి షెడ్యూల్ ప్రారంభం కానుండగా, మే 18 నుంచి అండర్‌వాటర్ సన్నివేశాల షూటింగ్ చేపట్టాలని చిత్రబృందం యోచిస్తోంది. ఈ సినిమాలో మహేష్ బాబు ద్విపాత్రాభినయం పోషిస్తుండగా, ‘రుద్ర’ మరియు ‘శ్రీరాముడు’ పాత్రల్లో కనిపించనున్నారని టాక్. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రకాశ్ రాజ్ వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కథను విజయేంద్ర ప్రసాద్ అందిస్తుండగా, సంగీతాన్ని ఎం.ఎం. కీరవాణి సమకూరుస్తున్నారు. 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ భారీ చిత్రం గురించి వస్తున్న ప్రతి అప్డేట్ అభిమానుల్లో మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్రస్తుతం నీటి వివాదం నిజమా కాదా అన్నది క్లారిటీ రావాల్సి ఉంది.

## బాడీ షేమింగ్‌తో

# నరకం చూశా..

### – 15 రోజులు ఆసుపత్రిలో చికిత్స: సుప్రిత ఎమోషనల్



ప్రముఖ క్యారెక్టర్ ఆర్టిస్ట్ సురేఖా వాణి కుమార్తెగా ప్రేక్షకులకు పరిచయమైన సుప్రిత ఇటీవల తన వ్యక్తిగత జీవితంలోని కఠిన అనుభవాలను గుర్తుచేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. సోషల్ మీడియా స్టార్‌గా కెరీర్ ప్రారంభించిన ఆమె, ప్రస్తుతం హీరోయిన్‌గా సినీ రంగంలో ముందుకు సాగుతున్నారు. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సుప్రిత, సోషల్ మీడియాలో ఎదురైన విమర్శలు, బాడీ షేమింగ్ కామెంట్లు తనపై తీవ్ర ప్రభావం చూపాయని చెప్పారు. బరువు తగ్గాలనే ఆరాటంలో తాను అనుసరించిన తప్పుడు ఆహారపు అలవాట్లు తన ఆరోగ్యాన్ని పూర్తిగా దెబ్బతీశాయని వెల్లడించారు.రోజుకు 15 గంటల పాటు ఏమీ తినకుండా ఉండి, తర్వాత ఒక్కసారిగా హెవీ ఫుడ్ తీసుకునేదాన్ని. దీంతో వాంతులు, తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వచ్చాయి.15 రోజుల పాటు ఆసుపత్రిలో ఉండాల్సి వచ్చింది. నీళ్లు తాగినా కూడా పడని పరిస్థితి. ఆ నొప్పి తట్టుకోలేక ఒక దశలో ‘నన్ను చంపేయండి’ అని అమ్మను అడిగాను అంటూ తన అనుభవాన్ని వివరించారు. ఈ ఘటన తనను మానసికంగా కూడా తీవ్రంగా ప్రభావితం చేసిందని చెప్పారు. ప్రస్తుతం పూర్తిగా కోలుకున్న సుప్రిత తన కెరీర్‌పై స్పష్టతతో ముందుకు సాగుతున్నారు. కేవలం హీరోయిన్ పాత్రలకే పరిమితం కాకుండా, మంచి ప్రాధాన్యత ఉన్న పాత్రలు వస్తే క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా కూడా నటించడానికి సిద్ధమని తెలిపారు.ఇక అగ్ర హీరోల సినిమాల్లో కూడా తాను నటించాలనే ఆసక్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్ సినిమాల్లో చెల్లెలి పాత్రలు వచ్చినా చేయడానికి రెడీ అని చెప్పారు. అయితే తనకు ఇష్టమైన విజయ్ దేవరకొండ, అఖిల్ అక్కినేని సరసన అలాంటి పాత్రలు చేయడం కష్టమని సరదాగా వ్యాఖ్యానించారు. సుప్రిత ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. తల్లి ప్రోత్సాహంతో నటనలో శిక్షణ తీసుకున్న ఆమె, ఇప్పటికే కొన్ని సినిమాల ద్వారా ప్రేక్షకులను అలరించారు. బిగ్ బాస్ ఫేమ్ అమర్ దీప్ చౌదరి సరసన నటిస్తున్న ‘చౌదరి గారి అబ్బాయితో నాయుడు గారి అమ్మాయి’ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. 2019లో ‘మనీ మైండెడ్ గర్ల్ ఫ్రెండ్’ షార్ట్ ఫిల్మ్‌తో ప్రారంభమైన సుప్రిత ప్రయాణం, ఇప్పుడు వెండితెరపై మరింత బలంగా కొనసాగుతోంది. గ్లామర్‌తో పాటు నటనకు ప్రాధాన్యమున్న పాత్రలను ఎంచుకుంటూ, తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకునే దిశగా ఆమె అడుగులు వేస్తున్నారు.

## నన్ను పెళ్లి చేసుకుంటావా అని

# శ్రీదేవి అడిగింది: రాజశేఖర్





టాలీవుడ్ సీనియర్ నటుడు రాజశేఖర్ తన వివాహ బంధం వెనుక ఉన్న తెలియని కోణాలను తాజాగా ఒక ఇంటర్వ్యూలో బయటపెట్టారు. కెరీర్ ప్రారంభంలో అగ్ర కథానాయిక శ్రీదేవి తనను పెళ్లి చేసుకోవాలని కోరినట్లు ఆయన సంచలన విషయాన్ని వెల్లడించారు. అయితే, అప్పట్లో తమ కుటుంబంలో కుల కట్టుబాట్లు ఎక్కువగా ఉండటంతో సొంత కులం అమ్మాయినే చేసుకోవాలని తనపై తీవ్ర ఒత్తిడి ఉండేదని రాజశేఖర్ గుర్తు చేసుకున్నారు. ఈ క్రమంలో తన మనసులోని మాటను నటి జీవిత వద్ద ప్రస్తావించగా, ఆమె ఇచ్చిన సమాధానం తనను కదిలించిందని చెప్పారు. “నీకు ఇష్టమైన వ్యక్తిని పెళ్లి చేసుకో.. కానీ నేను మాత్రం జీవితాంతం ఒంటరిగానే ఉండిపోతాను” అని జీవిత చెప్పిందని... దీంతో, ఆమెపై గౌరవం మరింత పెరిగిందని తెలిపారు. ఆ తర్వాత అన్ని అడ్డంకులను అధిగమించి జీవితను రాజశేఖర్ జీవిత భాగస్వామిగా చేసుకున్నారు. దశాబ్దాలు గడుస్తున్నా నేటికీ ఈ జంట టాలీవుడ్‌లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ సెలబ్రిటీ కపుల్‌గా కొనసాగుతుండటం విశేషం.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com